

పొగాకు రైతులకు గుడ్ న్యూస్ చెప్పిన మంత్రి పెమ్మసాని


# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక




పీకే వ్యూహం ఫలించింది.. బాంకీపూర్ ఉపఎన్నికలో బీజేపీ చిత్తు


పచురణ: కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 157 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08, బుధవారం 05-08-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## పాకిస్థాన్‌లో అతిపెద్ద స్కామ్ మంత్రి నఖ్వీ వ్యాఖ్యలతో రాజకీయ ప్రకంపనలు!

- దేశ చరిత్రలోనే అతిపెద్ద స్కామ్‌ను బయటపెట్టానన్న పాక్ అంతర్గత మంత్రి
- 21 ఏళ్లుగా న్యాయమూర్తులు, నేతలు లంచాలు తీసుకున్నారని ఆరోపణ
- నఖ్వీ వ్యాఖ్యల వెనుక సైన్యాధిపతి అండ ఉందనే ఊహాగానాలు
- మంత్రివర్గ సహచరుడిపైనే పాక్ రక్షణ మంత్రి విమర్శలతో బయటపడ్డ విభేదాలు
- ప్రభుత్వాన్ని బలహీనపరుస్తున్నారంటూ నఖ్వీ రాజీనామాకు విపక్షాల డిమాండ్



పాకిస్థాన్ రాజకీయాల్లో తీవ్ర ప్రకంపనలు రేగాయి. దేశ చరిత్రలోనే అతిపెద్ద కుంభకోణాన్ని తాను బయటపెట్టినట్లు అంతర్గత వ్యవహారాల శాఖ మంత్రి మొహ్సిన్ నఖ్వీ చేసిన వ్యాఖ్యలు అధికార వర్గాల్లోని విభేదాలను బట్టబయలు చేశాయి. న్యాయమూర్తులు, బ్యూరోక్రాట్లు, రాజకీయ నాయకులు, బ్యాంకర్లు ఈ స్కామ్‌లో భాగస్వాములుగా ఉన్నారని, గత 21 ఏళ్లుగా లంచాలు చేతులు మారాయని ఆయన ఆరోపించారు. ఈ వ్యాఖ్యల వెనుక సైన్యం, - మిగతా 2 లో

## ఇరాన్‌ను ఎలా ఒత్తిడికి గురిచేయాలి? కొత్త ఆలోచనలు కోరిన అమెరికా

- నిఘా విశ్లేషకులకు సెంట్‌కామ్ ఈ-మెయిల్
- వినూత్న ఆలోచనలు పంపాలని సూచన
- వైమానిక దాడులపై సందేహాలు
- భూగర్భ కేంద్రాలపై దాడి క్లిష్టమని అంచనా
- చర్చలకు ఇరాన్‌ను తీసుకురావడమే అమెరికా లక్ష్యం



ఇరాన్‌పై మరింత ఒత్తిడి పెంచేందుకు వినూత్న మార్గాలను సూచించాలని అమెరికా సెంట్రల్ కమాండ్ (సెంట్‌కామ్) తమ నిఘా విశ్లేషకులను కోరినట్లు అంతర్జాతీయ మీడియా వెల్లడించింది. ప్రస్తుత వ్యూహాలతో అధ్యక్షుడు - మిగతా 2 లో

## 'అమరజీవి జలధార' గోదావరి జిల్లాల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం



- జల్ జీవన్ మిషన్ కింద అమలవుతున్న 'అమరజీవి జలధార' ప్రాజెక్టు
- తీరప్రాంతాల్లోని 33 లక్షల మందికి సురక్షిత మంచినీటిని అందించడమే లక్ష్యం
- నిర్దేశిత వ్యవధిలోనే నిర్మాణాలను పూర్తి చేయాలన్న పవన్

జల్ జీవన్ మిషన్ కింద చేపడుతున్న 'అమరజీవి జలధార' ప్రాజెక్టు - మిగతా 2 లో

## నైతిక విలువలతోనే సంపూర్ణ విద్యా వికాసం

మంత్రి లోకేశ్‌తో చాగంటి కోటేశ్వరరావు



- విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌తో చాగంటి కోటేశ్వరరావు భేటీ
- నైతిక విలువలతో కూడిన విద్య ఆవశ్యకతపై కీలక చర్చ
- విద్యార్థులను బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- ప్రభుత్వ పాఠశాలల్లో నైతిక విలువల బోధనపై సమీక్ష

ప్రముఖ ప్రవచనకర్త, నైతిక విలువల సలహాదారు బ్రహ్మశ్రీ - మిగతా 2 లో

# వాళ్లది విధ్వంసం మాది పునర్నిర్మాణం

- రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేసిన చంద్రబాబు
- గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం రూ.9.74 లక్షల కోట్ల అప్పుల ఊబిలో కూరుకుపోయిందన్న సీఎం
- రెండేళ్లలో రూ.1.49 లక్షల కోట్ల సంక్షేమం, రూ.30,607 ఉద్యోగాలు అందించామని వెల్లడి
- అమరావతి, పోలవరం పూర్తి చేసి తీరతామని స్పష్టం చేసిన చంద్రబాబు
- విశాఖ, అమరావతి, తిరుపతి కేంద్రాలుగా ట్రిపుల్ ఇంజన్ గ్రోత్ వ్యూహంతో సమగ్రాభివృద్ధి
- సంక్షేమం ఆగదు, అభివృద్ధీ ఆగదన్న చంద్రబాబు



2లో

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితిపై ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం నాడు శ్వేతపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ పాలనను "విధ్వంసం"గా అభివర్ణిస్తూ, తమ ఎన్డీయే ప్రభుత్వం చేపడుతున్నది

# నిరుద్యోగ సంక్షోభం మోదీ సర్కార్‌కు పెనుసవాల్

- పరీక్ష పత్రాల లీక్‌పై యువత ఆగ్రహం.. కేంద్ర మంత్రి రాజీనామా
- దేశంలో తీవ్రమవుతున్న నిరుద్యోగ సంక్షోభంపై నిపుణుల ఆందోళన
- విద్యా వ్యవస్థ వైఫల్యం, పడిపోతున్న ఉపాధి అవకాశాలు
- మోదీ సర్కార్‌కు దీర్ఘకాలిక సవాల్‌గా మారిన యువత అసంతృప్తి



2లో

పరీక్ష పత్రాల లీకేజీ ఉదంతాలపై దేశవ్యాప్తంగా యువత నిరసనలతో అట్టుడగడంతో, గత నెలలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ పరిణామంతో మోదీ

## ఆలస్యం చేస్తే చాలా కష్టం



- జనన మరణాల నమోదుకు కొత్త రూల్స్.. పార్లమెంట్‌లో బిల్లుకు ఆమోదం!
- ఆలస్యంగా చేసే రిజిస్ట్రేషన్లకు కఠినమైన నిబంధనలు
- రెండేళ్లు దాటితే జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఉత్తర్వులు అవసరం
- దేశంలో 99 శాతానికి పైగా పెరిగిన జనన, మరణాల నమోదు
- గుర్తింపు మోసాలను అరికట్టడమే లక్ష్యమని తెలిపిన కేంద్రం

దేశంలో జనన మరణాల నమోదు ప్రక్రియను మరింత పటిష్ఠం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం - మిగతా 2 లో

## అయోధ్య నిధుల కేసులో సాధువుల ప్రమేయం లేదు



- అయోధ్య నిధుల దుర్వినియోగం కేసులో సాధువుల ప్రమేయం లేదని వెల్లడి
- సిట్ ప్రాథమిక నివేదికలో ఈ విషయం స్పష్టమైందన్న ముఖ్యమంత్రి
- యూపీ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే విపక్షాల కుట్ర అని ఆరోపణ

అయోధ్యలోని శ్రీరామ జన్మభూమి ఆలయ విరాళాల దుర్వినియోగం ఆరోపణల- మిగతా 2 లో

## నియోజకవర్గానికైనా స్థానిక ఎమ్మెల్యేనే బాస్



- తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు
- 7 పేజీలతో నివేదికను పీసీసీ చీఫ్ కు అందించిన జగ్గారెడ్డి
- అందరి నుంచి అభిప్రాయాలను సేకరించి నివేదికను తయారు చేశామన్న జగ్గారెడ్డి

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న అంతర్గత - మిగతా 2 లో

## హైదరాబాద్ కు భారీ వర్ష సూచన ఎల్లో అలర్ట్ జారీ



- వాయుగుండం కారణంగా తెలంగాణలో భారీ వర్షాలు
- హైదరాబాద్ లో నేడు ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం
- వాహనదారులు, ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్న అధికారులు

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా తెలంగాణలో వర్షాలు విరామం - మిగతా 2 లో

# కొత్త పింఛన్లకు గ్రీన్ సిగ్నల్ 2.25 లక్షల మంది అకౌంట్‌లోకి డబ్బులు

- తెలంగాణ ప్రభుత్వం కొత్త 'చేయూత'
- సామాజిక భద్రత పింఛన్ల పంపిణీని ఆగస్టు 15, 2026 నుంచి ప్రారంభించనుంది
- తొలి దశలో 2,25,599 మంది అర్హులకు పింఛన్లు మంజూరు చేశారు.



2లో

తెలంగాణలో కొత్త సామాజిక భద్రత పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులైన లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం శు భవార్త ప్రకటించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా కొత్త 'చేయూత' పింఛన్ల

## 'అమరజీవి జలధార' గోదావరి జిల్లాల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

మొదటిపేజీ తరువాయి – ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లోని తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతుందని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. మంగళగిరిలోని తన క్యాంప్ కార్యాలయంలో ఈ ప్రాజెక్టు పనుల పురోగతిపై ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. తీరప్రాంతాల్లోని దాదాపు 33 లక్షల మంది ప్రజలకు సురక్షితమైన మంచినీటిని అందించడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్టును రూపొందించినట్లు పవన్ వివరించారు. నిర్మాణ పనుల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ నాణ్యత విషయంలో రాజీ పడకూడదని అధికారులకు స్పష్టం చేశారు. నిర్దేశిత వ్యవధిలోనే కీలక నిర్మాణాలను పూర్తి చేసి, ప్రాజెక్టును సాధ్యమైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. తీరప్రాంత ప్రజల తాగునీటి భద్రతను నిర్ధారించడంలో జల్ జీవన్ మిషన్ కీలక పాత్ర పోషిస్తోందని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం కొనియాడారు.

## నైతిక విలువలతోనే సంపూర్ణ విద్యా వికాసం

మొదటిపేజీ తరువాయి – చాగంటి కోటేశ్వరరావు మంగళవారం రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్‌తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఉండవల్లిలోని మంత్రి నివాసంలో జరిగిన ఈ సమావేశంలో.. విద్యా వ్యవస్థలో నైతిక విలువల ప్రాముఖ్యత, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే అంశాలపై వీరిద్దరి మధ్య కీలక చర్చ జరిగింది. ఈ సందర్భంగా చాగంటి కోటేశ్వరరావు మాట్లాడుతూ.. విద్యార్థులను సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దాలంటే నైతిక విలువలతో కూడిన విద్య అందించడం ఎంతో కీలకమని అభిప్రాయపడ్డారు. చిన్నతనం నుంచే పిల్లల్లో మానవతా విలువలు, క్రమశిక్షణ, నైతికత వంటి గుణాలను పెంపొందించాల్సిన అవసరాన్ని ఆయన మంత్రికి వివరించారు. కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా, సంపూర్ణ వికాసం దిశగా విద్యార్థులను ప్రోత్సహించాలని సూచించారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ పాఠశాలల్లో చాగంటి కోటేశ్వరరావు దిశానిర్దేశంలో రూపొందించిన నైతిక విలువల పాఠ్యాంశాలను 'నో బ్యాగ్ డే' రోజున బోధిస్తున్న సంగతి తెలిసిందే. నైతిక విలువలతో కూడిన విద్య ద్వారానే సమగ్ర విద్యా వికాసం సాధ్యమని నమ్మిన ప్రభుత్వం చేస్తున్న కృషిలో భాగస్వామి కావడం పట్ల చాగంటి సంతోషం వ్యక్తం చేశారు. భేటీ ముగిసిన అనంతరం మంత్రి లోకేశ్ స్వయంగా చాగంటి గారిని కారు వద్దకు వచ్చి వినయపూర్వకంగా సాగనంపారు.

## నియోజకవర్గానికైనా స్థానిక ఎమ్మెల్యేనే బాస్

మొదటిపేజీ తరువాయి – విభేదాలు, వర్గపోరు అంశంపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, పార్టీ పరిశీలకుడు జగ్గారెడ్డి తన సమగ్ర నివేదికను సిద్ధం చేశారు. మొత్తం 7 పేజీలతో కూడిన ఈ రిపోర్టును సీల్డ్ కవర్‌లో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌కు ఆయన అందజేశారు. తుంగతుర్తి నియోజకవర్గంలో ఇటీవల చోటుచేసుకున్న ఘర్షణలు, వర్గ విభేదాలపై గత పది రోజుల పాటు క్షేత్రస్థాయిలో పర్యటించి ఇరువర్గాలు, స్థానిక నాయకులు, కార్యకర్తల నుంచి అభిప్రాయాలను సేకరించినట్లు జగ్గారెడ్డి తెలిపారు. ఆ వివరాలన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే ఈ నివేదికను రూపొందించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన... ఏ నియోజకవర్గానికైనా స్థానిక ఎమ్మెల్యేనే 'ఫస్ట్ బాస్' అని, ఆ తర్వాతి స్థానంలోనే ఎంపీ, మంత్రులు ఉంటారని స్పష్టం చేశారు. అలాగే మూడో ప్రాధాన్యత డీసీసీ అధ్యక్షుడికి ఉంటుందని వ్యాఖ్యానించారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి సంబంధించిన వివాదాలు, ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలను కూడా ఈ నివేదికలో పొందుపరిచామని చెప్పారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీకి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలు ప్రధాన స్తంభాలని ఈ సందర్భంగా జగ్గారెడ్డి పేర్కొన్నారు.

## హైదరాబాద్ కు భారీ వర్ష సూచన.. ఎల్లో అలర్ట్ జారీ

మొదటిపేజీ తరువాయి – లేకుండా కురుస్తున్నాయి. వీటి ప్రభావంతో నేడు హైదరాబాద్ నగరం వ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు నగర ప్రజలను అప్రమత్తం చేస్తూ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఆకాశం రోజంతా మేఘావృతమై ఉంటుందని, పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. నిన్న హైదరాబాద్‌తో పాటు ఉత్తర తెలంగాణ జిల్లాల్లో కుండపోత వర్షం ముంచెత్తింది. గడిచిన 24 గంటల్లో కామారెడ్డి జిల్లాలో అత్యధికంగా 18.2 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు కాగా... వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లోనూ భారీ వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. రోడ్లపైకి వస్తున్న వాహనదారులు, ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## ఆలస్యం చేస్తే చాలా కష్టం

మొదటిపేజీ తరువాయి – ప్రతిపాదించిన కీలక బిల్లుకు పార్లమెంట్ ఆమోద ముద్ర వేసింది. జనన మరణాల నమోదు (సవరణ) బిల్లు-2026కు మంగళవారం రాజ్యసభ ఆమోదం తెలిపింది. లోక్‌సభలో ఇదివరకే ఆమోదం పొందిన ఈ బిల్లు, త్వరలోనే చట్టరూపం దాల్చనుంది. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. తాజా సవరణల ప్రకారం, జనన లేదా మరణ ధ్రువీకరణ పత్రాలను ఆలస్యంగా నమోదు చేయాలంటే కఠిన నిబంధనలు వర్తిస్తాయి. ఘటన (పుట్టిన లేదా మరణించిన) జరిగిన ఏడాది తర్వాత (రెండేళ్ల లోపు) నమోదు చేయాల్సి వస్తే జిల్లా మేజిస్ట్రేట్ లేదా సబ్-డివిజనల్ మేజిస్ట్రేట్ నుంచి ముందస్తు అనుమతి పొందడం తప్పనిసరి. ఒకవేళ రెండేళ్లు దాటిన పక్షంలో, ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఉత్తర్వులు ఉంటేనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుంది. ఈ సందర్భంగా మంత్రి నిత్యానంద రాయ్ మాట్లాడుతూ, జనన మరణాలను నిర్ణీత సమయంలోగా నమోదు చేయడాన్ని ప్రోత్సహించడంతో పాటు, తప్పుడు సమాచారం, అవకతవకలను అరికట్టడమే ఈ బిల్లు ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 3.5 లక్షల రిజిస్ట్రేషన్ యూనిట్లు అందుబాటులో ఉన్నాయని, 2014లో 86.6 శాతంగా ఉన్న జననాల నమోదు 2024 నాటికి 99 శాతానికి పైగా చేరిందని ఆయన వివరించారు. అదేవిధంగా మరణాల నమోదు 72.5 శాతం నుంచి 99.4 శాతానికి పెరిగిందని మంత్రి వెల్లడించారు. బిల్లుపై జరిగిన చర్చలో భాగంగా బీజేపీ ఎంపీ దర్శన సింగ్ మాట్లాడుతూ, ఈ కొత్త సవరణలు వ్యవస్థను మరింత సరళంగా, పారదర్శకంగా మారుస్తాయని కొనియాడారు. అయితే, రెండేళ్ల తర్వాత జ్యుడీషియల్ మేజిస్ట్రేట్‌ను ఆశ్రయించాలనే నిబంధనపై బీజేడీ ఎంపీ డాక్టర్ సంతృప్త్ మిశ్రా కొంత ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ఇప్పటికే పనిభారంతో ఉన్న న్యాయస్థానాలపై మరింత ఒత్తిడి పెంచుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. వైసీపీ, కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, బీఆర్ఎస్, అన్నాడీఎంకే సహా పలు పార్టీల సభ్యులు ఈ బిల్లుకు మద్దతు తెలిపారు.

## అయోధ్య నిధుల కేసులో సాధువుల ప్రమేయం లేదు



మొదటిపేజీ తరువాయి – కేసులో సాధువులు, సంతుల ప్రమేయం ఏమీ లేదని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్పష్టం చేశారు. ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) సమర్పించిన ప్రాథమిక నివేదికలో ఈ విషయం వెల్లడైందని ఆయన మంగళవారం పేర్కొన్నారు. ఈ అంశంపై సమాజ్‌వాదీ పార్టీ, కాంగ్రెస్‌లు కేవలం రాజకీయ లబ్ధి కోసమే రాద్ధాంతం చేస్తున్నాయని యోగి ఆరోపించారు. ఉత్తరప్రదేశ్ ప్రతిష్ఠను మసకబార్చేందుకు, ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే విపక్షాలు ప్రయత్నిస్తున్నాయని ఆయన విమర్శించారు. అసెంబ్లీలో నిర్ణీత ఎజెండాపై చర్చ జరపకుండా, సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగించడం అప్రజాస్వామికమని, రాజ్యాంగ విరుద్ధమని ఆయన వ్యాఖ్యానించారు. ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ వర్షాకాల సమావేశాల్లో ఈ అంశాన్ని ప్రస్తావిస్తామని విపక్షాలు ప్రకటించడంతో ఈ వివాదం మరోసారి ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కేసు విచారణ నిమిత్తం ఐజీ కిరణ్ నేతృత్వంలో నూతన సిట్‌ను ఏర్పాటు చేసినట్లు జూలై 27న రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు విన్నవించింది. ఈ కేసుకు సంబంధించి దర్యాప్తు బృందం ఇప్పటివరకు ఎనిమిది మందిని అరెస్టు చేసినట్లు అధికారులు వెల్లడించారు.

# వాళ్లది విధ్వంసం, మాది పునర్నిర్మాణం

మొదటిపేజీ తరువాయి – "పునర్నిర్మాణం" అని స్పష్టం చేశారు. 2019 నుంచి 2024 మధ్య కాలంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పూర్తిగా నాశనం చేశారని, సంస్థలను నిర్వీర్యం చేసి, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని తీవ్ర స్థాయిలో విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన గత రెండేళ్లలో చేపట్టిన దిద్దుబాటు చర్యలు, భవిష్యత్ ప్రణాళికలను ఆయన సమగ్రంగా వివరించారు.

### గత ఐదేళ్లది విధ్వంసం.. మాది పునర్నిర్మాణం

2024 ఎన్నికల్లో ప్రజలు చారిత్రక తీర్పు ఇచ్చారని, ఇది ఒక నిశ్శబ్ద విప్లవం అని చంద్రబాబు అభివర్ణించారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో భయంకరమైన పరిస్థితులు నెలకొన్నాయని, స్వేచ్ఛగా మాట్లాడే పరిస్థితి కూడా లేదని అన్నారు. ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంస పాలన ప్రారంభమైందని, అమరావతిని ఆపేసి, పోలవరాన్ని నిర్వీర్యం చేసి, పారిశ్రామికవేత్తలను తరిమికొట్టి "బ్రాండ్ ఆంధ్రప్రదేశ్"ను పూర్తిగా దెబ్బతీశారని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చాక ప్రధాని నరేంద్ర మోదీ, జనసేన అధినేత పవన్ కల్యాణ్ సహకారంతో రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టేందుకు అనునిత్యం శ్రమిస్తున్నామని తెలిపారు.

### విభజన నష్టం కంటే విధ్వంసమే ఎక్కువ

2014లో రాష్ట్ర విభజన బాధాకరమైనప్పటికీ, 2019-24 మధ్య జరిగిన విధ్వంసం అంతకంటే భయంకరమైన మానసిక వేదనను మిగిల్చిందని చంద్రబాబు అన్నారు. విభజన సమయంలో 58% జనాభాకు 46% వనరులే వచ్చాయని, అయినా ఐదేళ్లలో కష్టపడి ఆర్థిక వ్యవస్థను ఒక దారికి తెచ్చామని గుర్తుచేశారు. కానీ, గత ప్రభుత్వం అన్ని వ్యవస్థలనూ నాశనం చేసిందని, అధికారుల నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసి, రాష్ట్రాన్ని అగమ్యగోచర స్థితిలోకి నెట్టిందని విమర్శించారు.

### ఆర్థిక గమనం.. రాష్ట్రాల మధ్య వ్యత్యాసం

గత ప్రభుత్వ ఆర్థిక విధానాల వల్ల ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య తలసరి ఆదాయంలో వ్యత్యాసం విపరీతంగా పెరిగిపోయిందని చంద్రబాబు అంకెలతో సహా వివరించారు. "2014-15లో తెలంగాణ, ఏపీ మధ్య తలసరి ఆదాయ వ్యత్యాసం రూ.30,201గా ఉండేది. మా ఐదేళ్ల పాలనలో దాన్ని రూ.25,000కు తగ్గించగలిగాం. కానీ, 2019-24 మధ్య కాలంలో ఈ వ్యత్యాసం ఏకంగా రూ.1,06,854కు పెరిగిపోయింది. ఒకవేళ 2014-19 మధ్య సాధించిన 13.5% వృద్ధిరేటు కొనసాగి ఉంటే, రాష్ట్రానికి అదనంగా రూ.76,195 కోట్ల ఆదాయం వచ్చేది. అప్పుడు అప్పులు చేయాల్సిన అవసరం ఉండేది కాదు" అని ఆయన విశ్లేషించారు.

అప్పుల ఊబిలోంచి బయటపడేస్తున్నాం

గత ప్రభుత్వం రాష్ట్రాన్ని రూ.9.74 లక్షల కోట్ల అప్పుల ఊబిలో ముంచిందని, నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం ఏపీ 'జీరో డెట్ సస్టైనబిలిటీ' స్థితికి చేరిందని, అంటే అప్పు పుట్టని దుస్థితికి వచ్చిందని చంద్రబాబు తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక పెండింగ్‌లో ఉన్న రూ.48,616 కోట్ల బిల్లుల్లో ఇప్పటికే రూ.29,000 కోట్లకు పైగా చెల్లించామని, ఉద్యోగుల బకాయిలు రూ.30,849 కోట్లు క్లియర్ చేశామని వివరించారు. అధిక వడ్డీలకు తీసుకున్న రూ.50,000 కోట్ల విలువైన 370 రుణాలను పునఃసమీక్షించి (రీ-నెగోషియేట్), ఏటా రూ.1,100 కోట్ల చొప్పున మొత్తం రూ.8,269 కోట్ల ఆదా చేశామన్నారు. నిధులు పక్కదారి పట్టడంతో నిలిచిపోయిన 86 కేంద్ర ప్రాయోజిత పథకాలను పునరుద్ధరించి, రూ.29,890 కోట్లు డ్రా చేయగలిగామని తెలిపారు.

### సంక్షేమానికి పెద్దపీట.. అభివృద్ధికి బాటలు

ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, సంక్షేమ హామీలను నెరవేర్చడంలో వెనకడుగు వేయలేదని చంద్రబాబు స్పష్టం చేశారు. గత రెండేళ్లలో సంక్షేమ పథకాల కోసం రూ.1,49,401 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా కింద రూ.68,296 కోట్లు, తల్లికి వందనం కింద రూ.20,210 కోట్లు, అన్నదాత సుఖీభవకు రూ.8,724 కోట్లు అందించామన్నారు. దీంతో పాటు, రెండేళ్లలో 30,607 ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని, ఇందులో 15,941 ఉపాధ్యాయ పోస్టులతో మెగా డీఎస్సీ చేపట్టామని గుర్తుచేశారు.

### 4, కుటుంబ సాధికారతతో పేదరిక నిర్మూలన

సంక్షేమం అంటే కేవలం డబ్బులు ఇవ్వడమే కాదని, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే తమ లక్ష్యమని చంద్రబాబు అన్నారు. ఇందుకోసం 'కుటుంబ సాధికారత మిషన్' ప్రారంభించామని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యానికి (ప్రజా) ప్రజల భాగస్వామ్యాన్ని (గ్రావశీజూశ్రీవ'ం ్ర్ఖుతీఅవతీంష్ట్రఱజూ) జోడించి 'పీ4' అనే నూతన విధానాన్ని ప్రవేశపెట్టామన్నారు. 'మార్గదర్శి బంగారు కుటుంబం' (వీదీఖ 10-20) పథకం కింద సమాజంలో ఆర్థికంగా ఉన్నత స్థాయిలో ఉన్న 10% మంది, వెనుకబడిన 20% కుటుంబాలను దత్తత తీసుకుని వారిని ఆర్థికంగా పైకి తీసుకురావాలని పిలుపునిచ్చారు.

### అమరావతి, పోలవరం పూర్తి చేసి తీరతాం

అమరావతి ప్రజల రాజధాని అని, అది ఒక సెల్ఫ్ ఫైనాన్సింగ్ ప్రాజెక్టు అని చంద్రబాబు పునరుద్ఘాటించారు. ఫేజ్-1 పనుల కోసం ఇప్పటికే రూ.41,000 కోట్లకు పైగా నిధులు సమీకరించామని, త్వరలోనే పనులు వేగవంతం చేస్తామని తెలిపారు. అదేవిధంగా, రాష్ట్ర జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును మార్చి నాటికి పూర్తిచేసి ప్రధానమంత్రి చేతుల మీదుగా ప్రారంభిస్తామని ప్రకటించారు. దీనికోసం రూ.12,157 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు.

### మూడు ప్రాంతాల సమగ్రాభివృద్ధికి ట్రిపుల్ ఇంజన్ వ్యూహం

రాష్ట్ర సమగ్రాభివృద్ధికి 'డబుల్ ఇంజన్ సర్కార్ - ట్రిపుల్ ఇంజన్ గ్రోత్' వ్యూహాన్ని అనుసరిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రాన్ని మూడు ఆర్థిక రీజియన్లుగా విభజించి అభివృద్ధి చేయనున్నట్లు ప్రకటించారు.

1. విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ (ఎజు=): పోర్ట్ ఆధారిత తయారీ, గ్రీన్ హైడ్రోజన్, ఏఐ, డేటా సెంటర్ల హబ్‌గా అభివృద్ధి చేస్తారు. సుమారు రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులతో 10 లక్షల ఉద్యోగాలు లక్ష్యం.
2. అమరావతి ఎకనామిక్ రీజియన్ (ూజు=): పరిపాలన, నాలెడ్జ్ క్యాపిటల్‌గా, ఏఐ, క్వాంటం, డేటా సెంటర్ల కేంద్రంగా తీర్చిదిద్దుతారు. రూ.6-8 లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యం.
3. తిరుపతి ఎకనామిక్ రీజియన్ (ుజు=): స్పేస్, డిఫెన్స్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, రెన్యువబుల్ ఎనర్జీ హబ్‌గా అభివృద్ధి చేస్తారు. రూ.10-12 లక్షల కోట్ల పెట్టుబడులతో 10 లక్షల ఉద్యోగాలు లక్ష్యం.

### ముందున్న సవాళ్లు.. భవిష్యత్ ప్రణాళిక

రాష్ట్ర సొంత ఆదాయంలో 98% ఉద్యోగుల జీతభత్యాలకే సరిపోతోందని, ఇది కర్ణాటక (28%), తెలంగాణ (44%)తో పోలిస్తే చాలా అధికమని చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. ఆదాయాన్ని పెంచుకుంటూ, ఖర్చులను అదుపు చేస్తూ ఆర్థిక క్రమశిక్షణ పాటించాల్సిన అవసరం ఉందన్నారు. పిపిపి, వైబిలిటీ గ్యాప్ ఫండింగ్ (ఎ+ఖీ) ద్వారా మూలధన వ్యయాన్ని పెంచుతామని తెలిపారు. అంతిమంగా రాష్ట్రాన్ని ఆరోగ్యకరమైన, సంపన్నమైన, సంతోషకరమైన సమాజంగా తీర్చిదిద్ది, 'స్వర్ణాంధ్ర విజన్ 2047' సాధించడమే తమ ధ్యేయమని స్పష్టం చేశారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## కొత్త పింఛన్లకు గ్రీన్ సిగ్నల్ 2.25 లక్షల మంది అకౌంట్‌లోకి డబ్బులు

మొదటిపేజీ తరువాయి – పంపిణీని ఆగస్టు 15 నుంచి ప్రారంభించాలని నిర్ణయించారు. తొలి దశలో సుమారు 2.25 లక్షలకుపైగా అర్హులకు కొత్త పింఛన్లు మంజూరు చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు పూర్తి చేస్తోంది. పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారికంగా ప్రారంభించనున్నారు. అదే సమయంలో జిల్లాల్లో ఇన్‌చార్జి మంత్రులు లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలను అందజేసేలా ప్రభుత్వం కార్యాచరణ రూపొందించింది. కార్యక్రమం సజావుగా జరిగేలా సంబంధిత శాఖలు ఇప్పటికే మార్గదర్శకాలను సిద్ధం చేశాయి. ప్రభుత్వ అంచనాల ప్రకారం రాష్ట్రంలో 2,25,599 మంది కొత్త అర్హులైన లబ్ధిదారులకు ఈ విడతలో పింఛన్లు మంజూరు కానున్నాయి. సామాజిక భద్రతను మరింత విస్తరించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో ఒంటరి మహిళలు, వితంతువులు, వృద్ధులు, దివ్యాంగులు, చేనేత కార్మికులు, గీత కార్మికులు, బీడీ కార్మికులు, బీడీ టేకేదార్లు, హెచ్ఐవీ-ఏఆర్టీ బాధితులు, ఫైలేరియా రోగులు, డయాలసిస్ పేషెంట్లు సామాజిక భద్రత పింఛన్లు పొందుతున్నారు. వీరితో పాటు తలసీమియా మరియు సికిల్ సెల్ అనీమియా బాధితులను కూడా పింఛన్ పథకంలో చేర్చాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో కొత్తగా మరిన్ని వర్గాలకు ఈ పథకం ప్రయోజనం అందనున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త లబ్ధిదారుల చేర్పు ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటివరకు మొత్తం 1,23,625 మంది కొత్త లబ్ధిదారులకు పింఛన్లు మంజూరు చేసినట్లు ప్రభుత్వ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇందులో 82,625 మంది వృద్ధాప్య పింఛన్, 19,044 మంది వితంతు పింఛన్, 13,830 మంది హెచ్ఐవీ-ఏఆర్టీ బాధితులు, 6,996 మంది డయాలసిస్ రోగులు, 982 మంది దివ్యాంగులు ఉన్నారు. తాజా ఆదేశాల నేపథ్యంలో అర్హుల గుర్తింపు ప్రక్రియను అధికారులు వేగవంతం చేశారు. ఇటీవల నిర్వహించిన కుల గణన (సీపెక్ సర్వే) ద్వారా సేకరించిన సమాచారం, అలాగే స్వయం సహాయక మహిళా సంఘాలు (ూ=+ం) అందించిన వివరాలను ఆధారంగా తీసుకుని లబ్ధిదారుల ఎంపిక చేపడుతున్నారు. ఈ ప్రక్రియను సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ (ూజుూ=ూ) అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

ఆగస్టు 15 నుండి ప్రారంభమయ్యే చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఎంతవరకు విజయవంతమవుతుంది?

- చాలా విజయవంతమవుతుంది
- మధ్యస్థంగా విజయవంతమవుతుంది
- తక్కువ విజయవంతమవుతుంది
- విజయవంతం కాదు

# నిరుద్యోగ సంక్షోభం మోదీ సర్కార్‌కు పెనుసవాల్

మొదటిపేజీ తరువాయి – ప్రభుత్వం తాత్కాలికంగా సంక్షోభం నుంచి గట్టెక్కినప్పటికీ, యువతలో పేరుకుపోతున్న అసంతృప్తి భవిష్యత్తులో ప్రభుత్వానికి దీర్ఘకాలిక సవాల్‌గా మారనుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ మేరకు అంతర్జాతీయ వార్తా సంస్థ బీబీసీ ఓ కథనం వెలువరించింది. లీకేజీ కేసుల విచారణ నిమిత్తం ఫాస్ట్-ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేస్తామని, పరీక్షా వ్యవస్థలో సంస్కరణల కోసం టెక్ నిపుణుడు నందన్ నీలేకని నేతృత్వంలో కమిటీని నియమిస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. అయినప్పటికీ, తగిన ఉపాధి అవకాశాలు కల్పనలోనూ, ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యంతో కూడిన విద్యను అందించడంలోనూ విఫలమవుతున్న ప్రస్తుత వ్యవస్థపై యువతలో అసహనం పెరుగుతోంది. వారి ఆందోళనలను నివృత్తి చేయడానికి ప్రభుత్వం మరింత నిర్మాణాత్మకమైన ప్రయత్నాలు చేయాల్సి ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. ప్రముఖ ఆర్థికవేత్త సంతోష్ మెహ్రోత్రా బీబీసీతో మాట్లాడుతూ, "గత దశాబ్ద కాలంలో కార్మిక మార్కెట్ స్థితుగతులు క్షీణించాయి. వ్యవసాయేతర ఉద్యోగాల సృష్టి మందగించడంతో పాటు, వాస్తవ వేతనాలు కూడా స్తంభించిపోయాయి" అని వెల్లడించారు. బలహీనమైన ఆర్థిక వ్యవస్థ వల్ల ఉద్యోగాలకు గిరాకీ పెరగడం లేదని, మరోవైపు మన విద్యా వ్యవస్థ సైతం నాణ్యమైన మానవ వనరులను అందించడంలోవెనుకబడి ఉందని ఆయన విశ్లేషించారు. అజీమ్ ప్రేమ్‌జీ యూనివర్సిటీ 'స్టేట్ ఆఫ్ వర్కింగ్ ఇండియా 2026' నివేదిక ప్రకారం, ప్రస్తుతం పట్టభద్రుల్లో నిరుద్యోగిత రేటు గత 25 ఏళ్ల నాటి తరహాలోనే 35-40 శాతం వద్ద కొనసాగుతోంది. అయితే, పెరిగిన జనాభా దృష్ట్యా సమస్య తీవ్రత మరింత అధికంగా కనిపిస్తోంది. 2023 నాటికి 67 శాతం మంది గ్రాడ్యుయేట్లకు సరైన ఉపాధి లేదని ఈ నివేదిక స్పష్టం చేసింది. అదేవిధంగా, జీడీపీలో తయారీ రంగం వాటా 17 శాతం నుంచి 14 శాతానికి తగ్గడం, కృత్రిమ మేధ (ఏఐ) రాకతో ఐటీ రంగంలో నియామకాలు మందగించడం ఈ సంక్షోభాన్ని మరింత జటిలం చేస్తున్నాయి. కేవలం ఏసీ కార్యాలయాల్లోని ఉద్యోగాలనే ఆశించకుండా, నైపుణ్యం ఆధారిత వృత్తులైన ప్లంబింగ్, ఎలక్ట్రీషియన్ వంటి పనులను కూడా చేపట్టేందుకు యువత సిద్ధపడాలని నిపుణులు సూచిస్తున్నారు. ప్రస్తుత యువత తమ తల్లిదండ్రుల కంటే మెరుగైన జీవన ప్రమాణాలను పొందలేని పరిస్థితులు నెలకొన్నాయని, ఇది దేశానికి పెను ముప్పుగా పరిణమించకుండా మోదీ ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలని మార్కెట్ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## పాకిస్థాన్‌లో అతిపెద్ద స్కామ్.. మంత్రి నఖ్వీ వ్యాఖ్యలతో రాజకీయ ప్రకంపనలు!



మొదటిపేజీ తరువాయి – పౌర ప్రభుత్వానికి మధ్య పెరుగుతున్న ఘర్షణ వాతావరణమే కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు. విలేకరులతో మాట్లాడుతూ.. ఈ కుంభకోణంలో బాధ్యులైన ప్రతి ఒక్కరిపై కఠిన చర్యలు తీసుకుంటామని నఖ్వీ హెచ్చరించారు. అయితే, ఆయన ఎవరి పేర్లనూ బయటపెట్టలేదు. కొద్ది రోజుల క్రితం కూడా ఆయన పాకిస్థాన్ పాలనా వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిపోయిందని వ్యాఖ్యానించారు. ఇది పౌర ప్రభుత్వంపై చేసిన విమర్శలుగానే అందరూ భావించారు. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) ఛైర్మన్‌గా కూడా ఉన్న నఖ్వీకి, ఆ దేశ సైన్యాధిపతి ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్‌కు అత్యంత సన్నిహితుడిగా పేరుంది. ఆయన చేసిన ఆరోపణలు పౌర సంస్థలను లక్ష్యంగా చేసుకున్నవే తప్ప, సైన్యం ప్రస్తావన ఎక్కడా లేకపోవడం గమనార్హం. నఖ్వీ వ్యాఖ్యలపై ప్రభుత్వంలోనే వ్యతిరేకత వ్యక్తమైంది. రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్, నఖ్వీపై బహిరంగంగా విమర్శలు గుప్పించారు. ఆయన కేబినెట్, పార్లమెంట్ సమావేశాలకు సరిగా హాజరు కావడం లేదని, ముందు తన సొంత మంత్రిత్వ శాఖ, పీసీబీలో సంస్కరణలు చేపట్టాలని చురకలు అంటించారు. మరోవైపు నఖ్వీ వ్యాఖ్యలు ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపరిచేలా ఉన్నాయంటూ 'పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ' (పీపీపీ) ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది. ప్రాంతీయ దౌత్య వ్యవహారాల్లో, ముఖ్యంగా ఇరాన్‌తో మధ్యవర్తిత్వ చర్చల్లో నఖ్వీ ప్రత్యేక ప్రతినిధిగా వ్యవహరించడం సైనిక నాయకత్వంతో ఆయనకున్న సాన్నిహిత్యాన్ని సూచిస్తోంది. ప్రస్తుత పరిణామాలు అధికార వర్గాల్లోని తీవ్ర విభేదాలను సూచిస్తున్నాయా? లేక అంతర్గత ఒత్తిడి వ్యూహాల్లో భాగమా? అనే దానిపై పాక్ రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది.

## ఇరాన్‌ను ఎలా ఒత్తిడికి గురిచేయాలి? కొత్త ఆలోచనలు కోరిన అమెరికా



మొదటిపేజీ తరువాయి – డొనాల్డ్ ట్రంప్ లక్ష్యాలు నెరవేరకపోవచ్చనే ఆందోళనతో ఈ చర్య చేపట్టినట్లు తెలిపింది. గత వారం సెంట్‌కామ్‌కు చెందిన ఓ సీనియర్ సైనిక అధికారి పెద్ద సంఖ్యలో నిఘా విశ్లేషకులకు ఈ-మెయిల్ పంపినట్లు సీఎన్ఎన్ వెల్లడించింది. ఇరాన్‌పై ఒత్తిడి పెంచే, కఠిన చర్యలకు దారి తీసే కొత్త ఆలోచనలు పంపాలని అందులో కోరినట్లు పేర్కొంది. సైనిక, దౌత్యపరమైన చర్యల పరిమితుల కారణంగా ఈ ప్రయత్నం జరిగినట్లు సమాచారం. ఈ అంశంపై సెంట్‌కామ్ ప్రతినిధి కెప్టెన్ టిమోతి హాకిన్స్ స్పందించారు. వినూత్న ఆలోచనలను ప్రోత్సహించడం తమ కమాండ్‌లో ఎప్పటి నుంచో కొనసాగుతున్న సంప్రదాయమని చెప్పారు. అడ్మిరల్ బ్రాడ్ కూపర్ తరచూ అన్ని స్థాయుల సిబ్బంది నుంచి సూచనలు కోరుతుంటారని వివరించారు. ఇటీవల ఇరాన్ సైనిక సామర్థ్యాలను బలహీనపరిచే లక్ష్యంతో అమెరికా వైమానిక దాడులు నిర్వహించింది. అయినా వాటి వల్ల ఇరాన్ చర్చలకు వస్తుందనే నమ్మకం అమెరికా నిఘా సంస్థలకు లేదని సీఎన్ఎన్ పేర్కొంది. భూగర్భంలో ఉన్న అణు కేంద్రాలను కేవలం వైమానిక దాడులతో ధ్వంసం చేయడం కష్టమని సైనిక వ్యూహకర్తలు భావిస్తున్నట్లు తెలిపింది. పరిమిత స్థాయిలో దాడులు చేపట్టే అవకాశాన్ని కూడా అమెరికా అధికారులు పరిశీలించినట్లు సమాచారం. మరోవైపు ఇరాన్ క్షిపణి సామర్థ్యాలపై ఒకటి నుంచి రెండు వారాలపాటు విస్తృత దాడులకు సంబంధించిన ప్రణాళికలు కూడా సిద్ధంగా ఉన్నట్లు వెల్లడైంది. అయితే సామాన్య పౌరుల మరణాలు పెరిగే ప్రమాదం, వైమానిక రక్షణ వ్యవస్థల నిల్వలు తగ్గిపోతుండటంపై ఆందోళనలతో తుది నిర్ణయం వాయిదా పడినట్లు తెలిపింది.

అఖండ భూమి

బుధవారం 05-08-2026

# జగన్ తన సంపద పెంచుకుంటే.. చంద్రబాబు ప్రజల ఆదాయం పెంచుతున్నారు : ప్రత్తిపాటి










వైసీపీ ప్రభుత్వ అప్పులు భారం తగ్గిస్తూనే, ప్రజల సంతోషస్థాయి తగ్గకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు.

కూటమి శ్రేణులు గెలుపు వ్యూహాలపై దృష్టిపెట్టి, మున్సిపల్ ఎన్నికల్లో అన్నివార్డుల్లో విజయం సాధించేలా చూడాలి.

8, 13, 14 వార్డుల్లో ఇంటింటికీ తెలుగుదేశంలో పాల్గొన్న ప్రత్తిపాటి

రూ.52 లక్షలతో చేపట్టే పలు అ భివృద్ధిపనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**చిలకలూరిపేట ఆగస్టు 04 అఖండ భూమి న్యూస్):** జగన్ అధికారంలో ఉన్నన్నాళ్లు సొంత ఆదాయం పెంచుకుంటే... చంద్రబాబు రెండేళ్లలోనే ప్రజల జీవన ప్రమాణాలు, వారి తలసరి ఆదాయ పెంపునకు ప్రత్యేక ఆర్థిక విధానాలు అమలు చేస్తున్నారని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంపై వేసిన అప్పులభారం తగ్గిస్తూనే, ప్రతినెలా ప్రజల సంతోష స్థాయి ఏమాత్రం తగ్గకుండా, సంక్షేమ పథకాలు అమలు చేయడం సామాన్య విషయం కాదన్నారు.

3 వార్డుల్లో రూ.52లక్షల విలువైన అభివృద్ధి పనులకు ప్రత్తిపాటి శంకుస్థాపన

మంగళవారం ఆయన చిలకలూరిపేట పట్టణంలోని 13, 14, 8 వార్డుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా 8 వ వార్డులో రూ.29 లక్షలతో నిర్మించే సీసీ రోడ్లు, డ్రైనేజ్ పనులకు, 13వ వార్డులో రూ.6.80 లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్డు, కల్వర్టు నిర్మాణానికి, 14వ వార్డులో రూ.16 లక్షలతో నిధులతో చేపట్టిన సీసీరోడ్డు, డ్రైన్ల నిర్మాణ పనులకు స్థానిక కూటమి నాయకులతో కలిసి ప్రత్తిపాటి శంకుస్థాపన చేశారు. అనంతరం ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా ప్రత్తిపాటి.. కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనా విజయాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి పలుచోట్ల మాట్లాడారు.

**జగన్ ఐదేళ్లు తన ఆదాయంపై దృష్టిపెట్టి, రాష్ట్ర ఆదాయానికి గండికొట్టాడు..**

గత ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా, భౌతికంగా విధ్వంసానికి గురిచేయకుండా ఉండుంటే.. నేడు ప్రజలు అభివృద్ధిపనుల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితులు ఉండేవి కావన్నారు. జగన్ సృష్టించిన ఆర్థిక విధ్వంసం వల్లే, నేడు ప్రజలు మరింత మెరుగైన సంక్షేమాన్ని, అభివృద్ధి ఫలాలు పొందడానికి ఆలస్యం అవుతోందన్నారు. జగన్ తన ఆదాయ పెంపుపై దృష్టి పెట్టి. రాష్ట్ర ఆదాయానికి గండికొట్టాడని ప్రత్తిపాటి అసహనం వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికల్లో చిలకలూరిపేట మున్సిపాలిటీలో అన్ని వార్డుల్లో కూటమి అభ్యర్థులే విజయం సాధించాలని, ఆ దిశగా శ్రేణులు ఇప్పటినుంచే ప్రణాళికబద్ధంగా గెలుపు వ్యూహాలపై దృష్టి పెట్టాలని ప్రత్తిపాటి సూచించారు.

కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, నెల్లూరి రంజిత్, టీడీపీ నాయకులు ముల్లా కరిముల్లా, సయ్యద్ వహబ్, మురకొండ మల్లిబాబు, కొత్త కోటేశ్వరరావు, హరిబాబు రెడ్డి, గోపిదేశి గంగాధర్, సుబ్బారావు, బీడింగ్ కరిముల్లా, బాజీ, బారి, వేటపాలెం సుభాని, నాగూర్ , కుంబా నాగేశ్వరరావు, వార్డు నాయకులు, కార్యకర్తలు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యామిత్ర కిట్లు పంపిణీ చేసిన ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి

--ఏలేశ్వరం మండలంలో 29 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కిట్లు అందజేత

--పుస్తకాలు,బ్యాగులు,యూనిఫామ్,షూస్ పంపిణీ





**ఏలేశ్వరం,(అఖండభూమి న్యూస్ ఆగస్టు 4):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం,ఏలేశ్వరం మండల పరిధిలోని 29 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర కిట్లను ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి పంపిణీ చేశారు.ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సూచనల మేరకు విద్యార్థినీ విద్యార్థులకు ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి చేతుల మీదుగా కిట్లను అందజేశారు.విద్యామిత్ర కిట్లలో భాగంగా పుస్తకాలు,పాఠశాల బ్యాగులు,యూనిఫామ్,షూస్ పంపిణీ చేశారు.అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి,వారికి అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు.భోజనం నాణ్యత,రుచిపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు,పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామరాజు వర్మ,ఎంఈవో అబ్బాయి,నాయకులు పలివెల శ్రీనివాస్,ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు,పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అల్లవారిపాలెం, రాజవోలు గ్రామాల్లో రైతుల అవగాహన సమావేశాలు.

మండల వ్యవసాయ అధికారి ఎండి ఫారూక్.





**చెరుకుపల్లి, ఆగస్టు 4 ( రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జి** :సిహెచ్ రాంబాబు. అఖండభూమి న్యూస్) చెరుకుపల్లి మండలంలోని అల్లవారిపాలెం లో మరియు రాజవోలు గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పప్పుధాన్యాల్లో ఆత్మనిర్భరత, ప్రస్తుత ఎల్నినో పరిస్థితులు మరియు జలాశయాల్లో నీటి లభ్యతను దృష్టిలో ఉంచి ఖరీఫ్ పంటల ప్రణాళికలకు సంబంధించిన రైతుల అవగాహన సమావేశాలు నిర్వహించబడ్డాయి. సమావేశంలో మండల వ్యవసాయ అధికారి చెరుకుపల్లి ఎండీ ఫారుఖ్ ప్రధానుడిగా పాల్గొని ప్రస్తుత ఎల్నినో పరిస్థితులు, నైరుతి రుతుపవనాల ప్రభావం, పక్కా వర్షాల ప్రకృతి మరియు కృష్ణా డెల్టాకు సాగునీటి లభ్యతపై వివరంగా రైతులకు సమాచారం అందజేశారు. ముఖ్యంగా ఎగువ జలాశయాలలోని నీటి నిల్వలపై ఆధారపడి ఉన్న పరిస్థితుల వల్ల ప్రస్తుతం నీటి లభ్యతపై స్పష్టత రాకముందు వరి నాట్లను తాత్కాలికంగా ఆగస్టు 15వ తారీఖు వరకు నిలిపివేయాలని, ఆ తారీఖుకు ఉపరితల స్థితిని పరిశీలించిన అనంతరం ప్రభుత్వం మరియు వ్యవసాయ శాఖ సూచనల మేరకు తదుపరి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. అదనంగా, తగ్గిన నీటి లభ్యత నేపథ్యంలో తక్కువ నీటి అవసరం ఉండే పప్పుధాన్యాలైన పెసర, మినుము వంటి పండ్లను వరికి ప్రత్యామ్నాయంగా సాగించడం ద్వారా తక్కువ పెట్టుబడితో స్థిరమైన ఆదాయం పొందే అవకాశాలున్నాయని వివరించారు. దేశీయంగా పప్పుధాన్య ఉత్పత్తి పెంచి దిగుమతులపై ఆధారతను తగ్గించి ఆత్మనిర్భర భారత్ లక్ష్య సాధనలో రైతులు కీలక భాగస్వాములు కావాలని సందేశం ఇచ్చారు. సమావేశంలో వరి సాగులో నీటి యాజమాన్యం, నీటి అందుబాటును బట్టి పంటల ఎంపిక, ప్రత్యామ్నాయ పంటల ప్రయోజనాలు మొదలైన అంశాలపై విస్తృత అవగాహన కల్పించి, రైతుల సందేహాలకు జవాబులు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అల్లవారిపాలెం గ్రామ పంచాయతీ కార్యదర్శి డి . శివరామ కృష్ణ, వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీ బి.డి. రామకృష్ణ, శ్రీమతి టి. అఖిల, ఏపీసీన్ఫ్ ఫమిట్ రాహేల్ రావు, స్థానిక రైతులు మరియు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

# తల్లి పాలే శిశువు జీవితానికి అమృతం... ఐసిడిఎస్ సిడిపిఓ పూర్ణిమ






**కాకినాడ జిల్లా జగ్గంపేట ఆగస్టు 4:** అఖండ భూమి ప్రతినిధి శ్రీనివాస్ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా జగ్గంపేట మండలం రాజపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని డెలివరీ వార్డులో డాక్టర్ పూజ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈఅవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ సిడిపిఓ పూర్ణిమ హాజరయ్యారు.బాలింతలకు తల్లి పాల ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం ఎఎన్ఎం, ఆశా కార్యకర్తలతో జరిగిన సమావేశంలో సిడిపిఓ పూర్ణిమ, డాక్టర్ పూజ మాట్లాడుతూ ప్రతి గర్భిణీ, బాలింతకు తల్లి పాల ప్రాముఖ్యతను వివరించి సరైన మార్గదర్శకత్వం అందించాలని అంగన్వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బందికి సూచించారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తల్లి పాలే బలమైన పునాది అని తెలిపారు. జగ్గంపేట మండలం సగరపేట, గోపాల్ నగర్ అంగన్వాడీ కేంద్రాలలో సిడిపిఓ పూర్ణిమ తల్లులకు అవగాహన కల్పించారు. ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశం ప్రతి కుటుంబానికి తల్లిపాల ప్రాముఖ్యత తెలియజేయడం, ప్రతి శిశువుకు తల్లి పాల హక్కు అందించడం. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం తల్లి పాలు శిశువుకు తొలి టీకా, సంపూర్ణ ఆహారం. శిశువు పుట్టిన వెంటనే మొదటి గంటలోనే తల్లి పాలు ఇవ్వాలి. మొదట వచ్చే పసుపు రంగు పాలు అయిన కొలస్ట్రం శిశువుకు రోగనిరోధక శక్తిని పెంచి అనేక వ్యాధుల నుండి కాపాడుతుంది. శిశువు పుట్టిన తర్వాత మొదటి ఆరు నెలలు తల్లి పాలు మాత్రమే ఇవ్వాలి. ఈ సమయంలో నీరు, తేనె, గ్లూకోజ్ నీరు, ఇతర ఆహారం అవసరం లేదు. ఆరు నెలల తర్వాత ఇంటి ఆహారంతో పాటు రెండు సంవత్సరాలు, అంతకంటే ఎక్కువ కాలం తల్లి పాలు కొనసాగించాలి. తల్లి పాల వల్ల శిశువుకు సంపూర్ణ పోషకాహారం అందుతుంది, రోగనిరోధక శక్తి పెరుగుతుంది, మెదడు ఎదుగుదల మెరుగుపడుతుంది, ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు బలమైన పునాది ఏర్పడుతుంది. తల్లికి ప్రసవానంతరం త్వరగా కోలుకోవడం, రక్తస్రావం తగ్గడం, రొమ్ము, అండాశయ క్యాన్సర్ల ప్రమాదం తగ్గడం వంటి ప్రయోజనాలు ఉన్నాయి. తల్లి, బిడ్డ మధ్య అనుబంధం బలపడుతుంది. కుటుంబ సభ్యులు తల్లికి అవసరమైన విశ్రాంతి, పోషకాహారం, మానసిక ధైర్యం అందించాలి. ప్రతి శిశువుకు తల్లి పాల హక్కు అందేలా అందరం కృషి చేయాలి. ఆరోగ్యవంతమైన పిల్లలు, ఆరోగ్యవంతమైన కుటుంబాలు ఉండేలా కృషి చేయాలి. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం, ఆశా కార్యకర్తలు, సూపర్ వైజర్లు సునీత, అమ్మాజీ, అంగన్వాడీ టీచర్లు, తల్లులు పాల్గొన్నారు.

## రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రభంజనం సృష్టించాలి !

క్లస్టర్ ఇంచార్జ్ “బోనంగి సత్యవతి”



**కొయ్యూరు అల్లూరి జిల్లా ఆగస్టు 4 అఖండ భూమి :** రాబోయే స్థానిక ఎన్నికల్లో మండలంలో ప్రభంజనం సృష్టించాలని టిడిపి పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ బోనంగి సత్యవతి పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలో కొమ్మిక పంచాయతీ కర్ణిక పాలెం లో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. యూనిట్ ఇంచార్జ్ గాలి చెన్నారావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ బోణంగి సత్యవతి మాట్లాడుతూ జాతీయ టిడిపి పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, పాడేరు మాజీ ఎమ్మెల్యే ఇన్చార్జ్ గిడ్డి ఈశ్వరి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. గడచిన రెండేళ్లలో కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేసిందన్నారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతంలో సోలార్ ఏర్పాటు, ట్రై కార్,సెర్ప్ రుణాలు, ఉచిత గ్యాస్, శ్రీ శక్తి పథకం, అన్నదాత సుఖీభవ తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పెంపు వంటి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు అందజేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. సంక్షేమం అందిస్తూ అభివృద్ధి చేస్తూ ముందుకు వెళుతుందని అన్నారు. అలాగే రానున్న స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు అందరిని గెలిపించే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకొని ప్రభంజనం సృష్టించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ఐ టి డి పి కోఆర్డినేటర్ జంపా వెంకటరమణ, చింతపల్లి మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు తోకల దేవి, బండారు సాంబమూర్తి, టిడిపి సీనియర్ నాయకులు లక్ష్మణరావు, శ్రీను, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## గంటవానిపల్లి తిమ్మాపురం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం







**మార్కాపురం జిల్లా పెద్ద దోర్నాల ఆగస్టు 4 (అఖండ భూమి న్యూస్) :** దోర్నాల మండలం లోని గంటవానీపల్లి మరియు తిమ్మాపురం గ్రామం లో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి డి జవహర్ లాల్ నాయక్ పాల్గొని ఎల్ నీనో ప్రభావం వలన వర్షాలు తక్కువగా ఉంటాయి. కావున రైతులు తక్కువ నీటితో పండే పంటలైన కంది, మినుములు, చిరుధాన్యాలు సాగు చేయాలని తెలిపారు. అలాగే ప్రధాన మంత్రి పసల్ భీమా పథకం గురించి తెలిపారు. అలాగే ఏపిఏఐఎం 2.0 ద్వారా యూరియా మరియు డి ఏ పి ఎరువులు అప్ ద్వారా రైతులు కొనుగోలు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో విఏఏ శివ శైలజ, ఏపీసీఎంఎఫ్ సిబ్బంది ఆనందరావు, రాములమ్మ, రైతులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ ఈశ్వరరెడ్డి, షడ్రక్ ల స్ఫూర్తితో ప్రజా పోరాటాలు...



**దేవనకొండ 04 ఆగస్టు (అఖండ భూమి న్యూస్):** ప్రజా సమస్యల పరిష్కారంలో మొక్కవోని దీక్షతో భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం పోరాడిన అమరులు కామ్రేడ్ ఎర్రగుడి ఈశ్వర్ రెడ్డి కామ్రేడ్ షడ్రక్ ల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలకు ప్రతి కార్యకర్త అంకితమవుదామని సిపిఎం జిల్లా నాయకులు బి వీరశేఖర్ పేర్కొన్నారు. మంగళవారం నాడు దేవనకొండలో స్థానిక సిఐటియు కార్యాలయం నందు, తెర్నేకల్ గ్రామంలో కామ్రేడ్ ఈశ్వర్ రెడ్డి భవన్ నందు ఎర్ర గుడి ఈశ్వర్ రెడ్డి 47 వ వర్ధంతి ,షడ్రక్ ల ఆరో వర్ధంతి సందర్భంగా ఆ పార్టీ ప్రజాసంఘాల శ్రేణులు అమరులకు ఘనంగా నివాళు లర్పించారు మండల కమిటీ సభ్యులు అశోక్,పరమేశ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వీరశేఖర్, బజారీ, గాజుల శ్రీనివాసులు మాట్లాడుతూ సుదీర్ఘ పోరాట నేపథ్యం కలిగి దళిత బడుగు బలహీన వర్గాల గిరిజన సమస్యలపై భూమి కోసం భుక్తి కోసం వారి విముక్తి కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన అమరజీవి కామ్రేడ్ ఈశ్వర్ రెడ్డి గారిని అదేవిధంగా జిల్లాలో పార్టీ నిర్మాణం కొరకు తన జీవితాన్నే పణంగా పెట్టిన షడ్రక్ జీవితం ఆదర్శమని వారు చూపిన బాటలో నేటి ప్రభుత్వాలు అనుశిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేక విధానాలపై ప్రజల తరపున పోరాటం నిర్వహిద్దామని వారు పేర్కొన్నారు ఎన్నికల సందర్భంగా హామీలు ఇచ్చిన ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చి ప్రజలను మోసం చేస్తున్నాయని విమర్శించారు మండలంలో సాగునీరు కరువు దళితవాడల్లో మౌలిక సదుపాయాలు ప్రజల రైతుల సమస్యలపై విస్తృత పోరాటాలకు సిద్ధమవుదామని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పాండురంగడు,దొడ్డప్ప ,కేపీ రాముడు,చక్రాల రంగన్న, శ్రీనివాసులు, ముత్యాల రాముడు, రంగడు, సుధాకర్ ,రవీంద్రా, లోకయ్య, లింగన్న, లక్ష్మిరెడ్డి, శివారెడ్డి, బడేసా తదితరులు పాల్గొన్నారు

# ఏవో సుధా మాధురి ఆధ్వర్యంలో ‘పొలం పిలుస్తుంది’ కార్యక్రమం

-- గోనేడ,కృష్ణవరం గ్రామాల్లో రైతులకు అవగాహన

--ప్రధానమంత్రి పంటల బీమా పథకంపై రైతులకు అవగాహన




**కిర్లంపూడి,(అఖండభూమి న్యూస్ ఆగస్టు 4):** గోనెడ,కృష్ణవరం గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ‘పొలం పిలుస్తుంది’ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారిణి నాగం సుధా మాధురి రైతులకు ప్రధానమంత్రి పంటల బీమా యోజన (పీఎంఎఫ్‌బీవై)పై అవగాహన కల్పించారు.ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావం కొనసాగుతున్న నేపథ్యంలో ప్రతి రైతు పంటల బీమా పథకంలో చేరాలని సూచించారు.బ్యాంకుల్లో పంట రుణం పొందని రైతులు కామన్ సర్వీస్ సెంటర్ (సీఎస్‌సీ)ల ద్వారా బీమా ప్రీమియం చెల్లించవచ్చని తెలిపారు.జిల్లాలో వరి పంటకు ఎకరానికి రూ.760 ప్రీమియం చెల్లించి ఈ నెల 15వ తేదీలోపు పథకంలో చేరాలని సూచించారు.రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉన్నాయని,ఎఫ్ఎఫ్ఎస్ యాప్ ద్వారా వాటిని పంపిణీ చేస్తున్నామని తెలిపారు.కాంప్లెక్స్ ఎరువులను నాట్లు వేసిన 15 రోజుల తర్వాత వినియోగించరాదని సూచించారు.ఈ కార్యక్రమంలో గోనడ ఎంపీటీసీ అల్లు శివరామకృష్ణ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొదిరెడ్ల సుబ్బారావు,ఏఈవో ఎన్ సీతారామమూర్తి,వీఏఏలు అహ్మద్ వల్లి,లింగేశ్వర్,అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

అఖండ భూమి

బుధవారం 05-08-2026

## చెక్ బౌన్స్ కేసులో ముద్దాయికి ఆరు నెలల జైలు

--రూ.1 లక్ష జరిమానా.. --ఫిర్యాదుదారుకు రూ.8 లక్షల నష్టపరిహారం..

--ప్రత్తిపాడు న్యాయస్థానం ఆదేశం

**ప్రత్తిపాడు,(అఖండభూమి న్యూస్ ఆగస్టు 4):** చెక్ బౌన్స్ కేసులో ముద్దాయికి ప్రత్తిపాడు న్యాయస్థానం ఆరు నెలల జైలు శిక్ష విధించింది. సీసీ నంబర్ 110/2019గా నమోదైన కేసులో సుదీర్ఘ వాదనలు విన్న న్యాయస్థానం ఫిర్యాదుదారు తరపు న్యాయవాది పలివెల నాగేంద్రరాజు వాదనలతో ఏకీభవించింది.ఈ మేరకు ముద్దాయికి ఆరు నెలల జైలు శిక్షతో పాటు రూ.1 లక్ష జరిమానా విధించింది.అలాగే ఫిర్యాదుదారు బలువు మల్లేశ్వరరావుకు రూ.8 లక్షల నష్టపరిహారం చెల్లించాలని న్యాయస్థానం ఆదేశించింది.

## పవన్ కళ్యాణ్ సేవా స్ఫూర్తితో ప్రతి మంగళవారం అన్నదానం -- తుమ్మలపల్లి రమేష్

డొక్కా సీతమ్మ క్యాంటీన్ ద్వారా 500 మందికి ఉచిత భోజనం





**కా, జగ్గంపేట అఖండ భూమి న్యూస్, ఆగస్టు 04:** జగ్గంపేట పట్టణంలోని పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డొక్కా సీతమ్మ క్యాంటీన్ ద్వారా మంగళవారం సుమారు 500 మందికి ఉచిత భోజనం అందించారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ, ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ప్రతి మంగళవారం నిరుపేదలు, కార్మికులు, అవసరమైన వారికి అన్నదాన కార్యక్రమాన్ని నిరంతరంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. సమాజానికి సేవ చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఇటువంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగిస్తామని అన్నారు.అనంతరం తుమ్మలపల్లి రమేష్ స్వయంగా భోజనం వడ్డించి, ప్రజలతో ఆప్యాయంగా మమేకమయ్యారు.ఈ కార్యక్రమం లో మాదారపు వీరబాబు, మరిసే రామకృష్ణ, గంధం శ్రీను,గాది నాగరాజు,ముత్యాల శ్రీను, గండికోట శ్రీను, ,డ్రిల్ మాస్టారు, పులి ప్రసాద్,గండికోట నాగేంద్ర,వీరమహిళలు మహేంద్రవాడ ఈశ్వరి, కొయ్యల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరికి సంక్షేమం - ప్రతి గ్రామానికి అభివృద్ధి సమస్యల పరిష్కారమే లక్ష్యం: మల్లేపల్లి ఇంటింటికి తెలుగుదేశం లో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ





**కాకినాడగండేపల్లి, ఆగస్టు 4 అఖండ భూమి ప్రతినిధి శ్రీనివాస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా సంక్షేమం, అభివృద్ధి ఫలాలను ప్రతి ఇంటికీ చేరవేసేందుకు చేపట్టిన "ఇంటింటికి సంక్షేమం" కార్యక్రమం గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామంలో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన కు మల్లేపల్లి గ్రామ మాజీ సర్పంచ్ దో మ్మ శ్రీను ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు ఘన స్వాగతం పలికారు. అనంతరంగ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ, గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని, ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేరుస్తున్నామని చెప్పారు. ఇంకా మిగిలి ఉన్న హామీలను కూడా త్వరలోనే అమలు చేసి ప్రజలకు మరింత మేలు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. గ్రామంలో గత రెండేళ్లలో జరిగిన అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలను ఆయన ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో అడపా భరత్, ఎస్వీఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, అడభా ల భాస్కరరావు, కుంచె రాజా, కొత్త కొండబాబు, చదరం చంటిబాబు, దిడ్డి శ్రీను, రామకుర్తి నరసింహ, కాటేపల్లి భద్రం, తెలగ రెడ్డి భద్రం, కొల్లు త్రిమూర్తులు, పంచ కట్ల రామకృష్ణ, చింతపల్లి వీరభద్రరావు,తణుకు దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదిమూలపు సురేష్ ను మర్యాదపూర్వం కలిసిన అడ్వకేట్ నేనవత్ అశోక్ నాయక్



**మార్కాపురం అఖండ భూమి:** మార్కాపురం జిల్లా ఎర్రగొండపాలెం మంగళవారం రోజు డాక్టర్ ఆదిమూలపు సురేష్ ను మాజీ మంత్రి మర్యాదపూర్వం కలిసిన నేనావత్ అశోక్ నాయక్.న్యాయవాది మార్కాపూర్ జిల్లా.

## ఏలేశ్వరంలో ఉద్యోగ,ఉపాధ్యాయ,కార్మికుల జేఏసీ ఏర్పాటు

--అధ్యక్షుడిగా ఎంవీఆర్ఆర్ వర్మ.. --ప్రధాన కార్యదర్శిగా కె రవి




**ఏలేశ్వరం,(అఖండభూమి న్యూస్ ఆగస్టు 4):** ఏలేశ్వరం ఉద్యోగ,ఉపాధ్యాయ,కార్మికుల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఏలేశ్వరంలోని యూటీఎఫ్ కార్యాలయంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి జె సోమరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు.జేఏసీ అధ్యక్షుడిగా ఏపీ ఎన్జీవో సంఘం అధ్యక్షుడు ఎంవీఆర్ఆర్ వర్మ,ప్రధాన కార్యదర్శిగా కె రవి,ట్రెజరర్‌గా యూటీఎఫ్‌కు చెందిన ఎస్ రాజశేఖర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జేఏసీ కో-చైర్మన్లుగా అవసరాల తిరుమల కుమార్ (కిషోర్),యూబీఎం కుమార్ (ఏపీఎస్ఆర్టీసీ),ఎస్ శేషురాజు (నగర పంచాయతీ), జి జె విల్సన్ బాబు (పెన్షనర్స్ అసోసియేషన్) ఎన్నికయ్యారు.వైస్ చైర్మన్లుగా ఎస్. పొన్నాలల్లు,సి హెచ్ కిరణ్ కుమార్, డాక్టర్ ఆర్ ఎస్ ఎన్ మూర్తి,ఎం లక్ష్మణ్ గొలగానిని ఎన్నుకున్నారు.సహాయ కార్యదర్శులుగా పి శ్రీను, పి మణికంఠ,బి రాజేంద్ర ప్రసాద్ (మెడికల్), యు విజయ్ కుమార్ రాజు (సీఐటీయూ), బి శ్రీహరి యాదవ్ (ఇరిగేషన్), బి కొండలరెడ్డి (యూటీఎఫ్) ఎన్నికయ్యారు.ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పి గంగాధర్ రావు దొరను ఎన్నుకున్నారు.ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా ఎస్ విజయలక్ష్మి, కె సునీత, పి నానిబాబు,ఆర్. సత్యవేణిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఉద్యోగ, ఉపాధ్యాయ,కార్మికుల సమస్యల పరిష్కారానికి సమష్టిగా కృషి చేయడంతో పాటు వారి హక్కుల పరిరక్షణకు జేఏసీ వేదికగా పనిచేయాలని సమావేశంలో నిర్ణయించినట్లు తెలిపారు.వివిధ ఉద్యోగ,కార్మిక సంఘాలను సమన్వయం చేసుకుంటూ సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ముందుకు సాగాలని నూతన కార్యవర్గం నిర్ణయించింది.

## రాచపల్లిలో తల్లిపాల వారోత్సవాలపై అవగాహన సదస్సు

--ఐసీడీఎస్ సీడీపీవో పద్మావతి ఆదేశాలతో కార్యక్రమం



**ప్రత్తిపాడు,(అఖండభూమి న్యూస్ ఆగస్టు 4):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం రాచపల్లి గ్రామంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఐసీడీఎస్ సీడీపీవో పద్మావతి ఆదేశాలతో చేపట్టిన ఈ కార్యక్రమానికి టీడీపీ నాయకుడు బుద్ధరాజు గోపిరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.తల్లిపాల ప్రాధాన్యతను వివరిస్తూ ప్లకార్డులు ప్రదర్శించి అవగాహన కల్పించారు.శిశువుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు తల్లిపాలు అత్యంత అవసరమని పేర్కొన్నారు ప్రతి తల్లి బిడ్డ పుట్టిన గంటలోపే తల్లిపాలు ఇవ్వడం ప్రారంభించాలని,మొదటి ఆరు నెలల పాటు కేవలం తల్లిపాలనే అందించాలని సూచించారు.తల్లిపాలపై సమాజంలో మరింత అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు.తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారాన్ని అందించడంతో పాటు రోగనిరోధక శక్తిని పెంపొందించి అనేక వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తాయని వివరించారు.ఆరు నెలల తర్వాత తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారం అందిస్తూ,రెండేళ్లు లేదా అంతకంటే ఎక్కువ కాలం తల్లిపాలు కొనసాగించాలని సూచించారు.తల్లులు అపోహలకు లోనుకాకుండా వైద్యుల సూచనలు పాటించాలని కోరారు.తల్లిపాలు బిడ్డ ఆరోగ్యానికే కాకుండా తల్లి ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తాయని పేర్కొన్నారు.ప్రసవం అనంతరం తల్లులకు తల్లిపాల ప్రాధాన్యతపై ఆసుపత్రుల్లో ప్రత్యేక అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.ప్రతి కుటుంబం తల్లిపాల ప్రాధాన్యతను గుర్తించి తల్లులకు పూర్తి సహకారం అందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కారే శ్రీరామచంద్ర,మానేపల్లి సత్తిబాబు,గల్లా తాతీలు,నారిపిరెడ్డి చక్రం,నూలు వెంకటరమణ,కారే రామకృష్ణ,బుద్ధరాజు రామకృష్ణరాజు,ఐసీడీఎస్ సూపర్వైజర్ చక్రవేణి,పీహెచ్‌సీ వైద్యురాలు గీత,అంగన్వాడీ టీచర్లు,ఎంఎల్‌హెచ్‌వీ,ఆరోగ్యశాఖ సిబ్బంది,బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ గ్రామాన్ని అభివృద్ధి చేయాలన్నదే కూటమి ప్రభుత్వం లక్ష్యం

బొర్రంపాలెం లో రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం

ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ...





**కాకినాడ జిల్లా గండేపల్లి ఆగస్టు 4: అఖండ భూమి ప్రతినిధి శ్రీనివాస్:** పేద ప్రజలకు సంక్షేమం అందించడంతోపాటు ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే కూటమి ప్రభుత్వ లక్ష్యమని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ వ్యాఖ్యానించారు. మంగళవారం గండేపల్లి మండలం బొర్రంపాలెం గ్రామం లో జరిగిన రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పాల్గొన్నారు. బొర్రంపాలెం చేరుకున్న మాజీ జడ్పిటిసి య ర్రంశెట్టి వెంకటలక్ష్మి బాబ్జి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి వెళ్లి గత రెండు సంవత్సరాల కూటమి పాలనలో ప్రజలకు అందిన సంక్షేమ పథకాలు, గ్రామంలో జరిగిన అభివృద్ధి పనుల గురించి వివరించారు. గ్రామంలో పింఛన్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, శ్రీ శక్తి వంటి పథకాలను అందించామని మిగిలి ఉన్న హామీలను కూడా తొందర్లోనే అమలు చేస్తామని అన్నారు. రోడ్లు, సాగునీరు, విద్య, వైద్యం మౌలిక వసతులతో ప్రతీ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. బొర్రంపాలెం గ్రామానికి చెందిన చిన్నారి బాబు గుండె ఆపరేషన్ కు 4 లక్షల 32,000 ముఖ్యమంత్రి సహాయనిధి నుండి సాంక్షన్ చేయించి చెక్కు అందించి చిన్నారి ప్రాణాలు కాపాడిన ఎమ్మెల్యే కి గ్రామంలో పర్యటిస్తున్న సమయంలో చిన్నారిని చూపించి ఆనందంతో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కి కృతజ్ఞతలు తెలియజేసిన చిన్నారి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో అడపా భరత్, అడబాల భాస్కరరావు ఎస్వీఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, బత్తుల సత్తిబాబు, పల్లపు సుబ్బారావు, దిడ్డి దేవుడు, యర్రంశెట్టి ఏసుబాబు, యర్రంశెట్టి పండు తదితరులు పాల్గొన్నారు.

## నువ్వు పంట ఆశాజనకం

కనీసం మద్దతు ధర కల్పించాలని అంటున్న రైతులు





**నాతవరం ఆగస్టు 4 అఖండ భూమి న్యూస్:** నాతవరం మండలంలో గుమ్మడిగొండ నాతవరం చిక్కుడుపాలెం గోల్కొండ పేట కెపి అగ్రహారం పలు గ్రామాలలో ఆరుతడి పంటలో భాగంగా గత రెండు నెలల క్రితం నువ్వు పంట రైతులు వేయడం జరిగింది కాలం అనుకూలించి నువ్వు పంట ఆశాజనకంగా ఉందని వెన్నులపైరు పొట్టు పైరు నువ్వులు అధిక దిగుబడి గా వచ్చిందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు నువ్వు పంటకు కింటా ఒక్కంటికి 12 వేల రూపాయలు ఉందని దళారి వ్యాపారులు చెప్పడంతో రైతులు పెట్టుబడులు ఎక్కువగా అయినందున నిరోత్సవం పొంది ప్రభుత్వం నువ్వు పంటకు కనీసం మద్దతు ధర ప్రకటించి రైతులను ఆదుకోవాలని పలువురు రైతులు వాపోయారు

## హోండా మరియు ఎయా ద్విచక్ర వాహన షోరూమ్‌లో తనిఖీలు. పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ (గ్రాప్లా)పై అవగాహన





**నంద్యాల జిల్లా,డోన్ ప్రతినిధి గణేష్, ఆగస్టు 5 ( అఖండభూమి న్యూస్ ):** బేతంచెర్ల పట్టణంలోని హోండా మరియు డోన్ టీవీఎస్ ద్విచక్ర వాహనాల షోరూంలను మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్ సందర్శించి, షోరూమ్‌లో నిర్వహిస్తున్న కార్యకలాపాలు, సంబంధిత రికార్డులు, చట్టబద్ధ పత్రాలను తనిఖీ చేశారు . ఈ సందర్భంగా షోరూమ్ యాజమాన్యం మరియు సిబ్బందికి గ్రాశీంత్అజవ గ్రాబఎశ్రీఅఎ గ్రావతీఎవజ్అశీఅ -- సానుకూల ప్రజాభిప్రాయం) గురించి అవగాహన కల్పించారు. వాహనం విక్రయించిన అనంతరం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున వినియోగదారులకు ఫోన్ కాల్ వెళ్లి, డీలర్ వాహనంపై నిర్ణయించిన ధరకు అదనంగా లేదా అనవసరంగా ఎలాంటి ఛార్జీలు వసూలు చేశారా అనే విషయంపై అభిప్రాయాన్ని తెలుసుకుంటున్నారన్నారు . వాహన కొనుగోలుదారుల నుండి ఎట్టి పరిస్థితుల్లోనూ అనధికారికంగా లేదా అదనపు ఛార్జీలు వసూలు చేయరాదని, ప్రతి లావాదేవీని పారదర్శకంగా నిర్వహించాలని, వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించి ప్రభుత్వ ఫీడ్‌బ్యాక్ కాల్ సందర్భంగా సానుకూల స్పందన వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనవసరమైన లేదా అదనపు రుసుములు వసూలు చేసినట్లు ఫిర్యాదులు అందినట్లయితే సంబంధిత డీలర్‌పై మోటారు వాహనాల చట్టం మరియు అమలులో ఉన్న నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోబడతాయని ఎంవిఐ క్రాంతికుమార్ తెలిపారు.

## రాష్ట్ర స్థాయి కరాటే పోటీలో రెండు స్వర్ణాలు సాధించిన హుస్సేన్ బాషా




**మార్కాపురం,ఆగస్ట్ 4(అఖండ భూమి):**పట్టుదల ఉంటే సాధించలేనిది లేదు అంటూ మార్కాపురం పట్టణానికి చెందిన 10 వ తరగతి విద్యార్థి షేక్ హుస్సేన్ బాషా నిరూపించాడు. వివరలలోకి వెళ్తే కరాటే అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఈ నెల విజయవాడ మ్యరీస్ స్టెల్లా ఇండోర్ స్టేడియం నందు నిర్వహించిన కరాటే పోటీలలో మార్కాపురం పట్టణానికి చెందిన వివేకానంద విద్యాపీఠంలో 10వ తరగతి చదువుతున్న మార్కాపురం జిల్లా ఎంఎస్ స్పోర్ట్స్ కరాటే స్కూల్ విద్యార్థి షేక్ హుస్సేన్ భాష కటా మరియు కుమీటే -61కేజీ కేటగిరీలలో 2 బంగారు పతకాలు సాధించి సత్తా చాటాడు.సాధారణ కుటుంబం నుంచి వచ్చిన హుస్సేన్ భాష తండ్రి మార్కాపురంలో ఏసీ టెక్నీషియన్ గా పనిచేస్తున్నారు.అతని తల్లి సాధారణ గృహిణి.మధ్యతరగతి జీవనం కొనసాగిస్తూ కూడా హుస్సేన్ లోని కరాటే పట్ల ఉన్న ఆసక్తిని గుర్తించి ప్రోత్సహం కల్పించిన తల్లిదండ్రులు ఆనందం వర్ణనాతీతం.ఈ సందర్భంగా పతాకాలు సాధించిన విద్యార్థిని హుస్సేన్ భాషను ఆంధ్రప్రదేశ్ కరాటే అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ కె ఎల్ మిల్టన్ శాస్త్రి మరియు ఆంధ్రప్రదేశ్ కరాటే అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ కొండూరి కీర్తన్,వైస్ ప్రెసిడెంట్ నల్లూరి మోహన్ రావు,మార్కాపురం ఎంఎస్ కరాటే విద్యార్థి షేక్ హుస్సేన్ బాషా ను ఇంకా ఎన్నో ఉన్నత స్థాయి శిఖరాలు చేరుకోవాలని సూచనలు ఇస్తూ ప్రత్యేకంగా అభినందించారు.అంతేకాకుండా ఎమ్మెస్ కరాటే స్పోర్ట్స్ స్కూల్ మేనేజ్మెంట్ మారం రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మరియు తోట ప్రసాద్ లకు తల్లిదండ్రులు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్ ఎస్ స్పోర్ట్స్ కరాటే స్కూల్ మేనేజ్మెంట్ శ్రీనివాస రెడ్డి,తోటప్రసాద్,వివేకానంద విద్యాపీఠం స్కూలు యాజమాన్యం ప్రధానం ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు,విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎస్సీ బాయ్స్ హాస్టల్ భవనాన్ని నిర్మించండి




జగ్గంపేట నియోజకవర్గంలోని జగ్గంపేట ఎస్సీ బాయ్స్ హాస్టల్ భవనం ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుంది. విద్యార్థులకు అనుకూలంగా లేకపోవడంతో రెండు సంవత్సరాల క్రితం హాస్టల్‌ను తాత్కాలికంగా వేరే ప్రాంతానికి మార్చారు. పాత ఎస్సీ బాయ్స్ హాస్టల్ ఉన్న స్థలంలోనే నూతన హాస్టల్ భవనాన్ని నిర్మించాలని బహుజన సమాజ్ పార్టీ కాకినాడ జిల్లా అడ్వైజర్ జుత్తుక నాగేశ్వరరావు డిమాండ్ చేస్తున్నారు. పాత హాస్టల్ స్థలం విద్యార్థులకు సౌకర్యవంతమైన ప్రాంతంలో ఉండటంతో పాటు ప్రభుత్వానికి ఇప్పటికే అందుబాటులో ఉన్న స్థలం కావడం వల్ల అక్కడే కొత్త భవనం నిర్మిస్తే విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించవచ్చని ఆయన తెలిపారు. జగ్గంపేట ఎస్సీ బాయ్స్ హాస్టల్ నిర్మాణానికి నిధులు మంజూరు అయినా సరే హాస్టల్ నిర్మాణానికి కాలయాపన చేస్తున్నారు. దీనికి ప్రధాన కారణం పాత హాస్టల్ ఉన్న స్థలంలో కాకుండా వేరే స్థలంలో నిర్మించడానికి కూటమి ప్రభుత్వ నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారని నాగేశ్వరరావు అన్నారు. ఎందుచేతనంటే జగ్గంపేట నడిబొడ్డున దళితుల పిల్లలు ఉండకూడదనే దురుద్దేశంతో ఈ ప్రయత్నం చేస్తున్నారు.పాత హాస్టల్ స్థలంలోనే ఆధునిక సౌకర్యాలతో నూతన భవన నిర్మాణాన్ని ప్రారంభించాలని ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులను ఆయన కోరారు.

## హాస్టల్ నిర్మాణం ఎప్పుడు ప్రారంభిస్తారు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆంధ్ర రాష్ట్ర ఇంచార్జ్ పులి ప్రసాద్ డిమాండ్





**జగ్గంపేట ఆగస్టు 4 :-** జగ్గంపేట లో ఉన్నటువంటి సాంఘిక సంక్షేమ శాఖ బాలుర ప్రత్యేక వసతి గృహం హాస్టల్ ఎప్పుడు నిర్మిస్తారు అని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆంధ్ర రాష్ట్ర ఇన్చార్జ్ పులి ప్రసాద్ డిమాండ్ చేశారు జగ్గంపేటలో ఎస్సీ బాయ్స్ హాస్టల్ 1982 సంవత్సరంలో స్థాపించినారు 1984 సంవత్సరంలో ప్రారంభించినారు ఇప్పటికీ 42 సంవత్సరాలు గడుస్తుంది కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే శిధిల అవస్థలో ఉన్నటువంటి హాస్టలను ఖాళీ చేయించి రెండు సంవత్సరాలు గడుస్తుంది హాస్టల్ ఇంటిగ్రేట్ టైపులో మూడు హాస్టల్లో కలిపి నిర్మిస్తానని స్థానిక శాసనసభ్యులు హామీ ఇచ్చినారు హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా హాస్టల్ నిర్మాణం చేపట్టలేదు దీనికి కారణం జగ్గంపేట మెయిన్ సెంటర్లో ఎస్సీ ఎస్టీ హాస్టల్ ఉండడం ఏమిటని ఎక్కడో ఊరి చివరన చెరువులో హాస్టల్ నిర్మించడం కోసం ప్రయత్నం చేస్తున్నారు ఇప్పుడు ఉన్నటువంటి హాస్టల్ స్థలము వాళ్ల కార్యకర్తలకు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించడానికి ప్రయత్నాలు జరుగుతున్నవి ఎస్సీ ఎస్టీ బీసీ పిల్లలే కదా వారు ఎక్కడున్నా పరవాలేదు అనే ఉద్దేశంతోటి ఈ ప్రయత్నం జరుగుతుంది దానిలో భాగంగా సోషల్ వెల్ఫేర్ డిడి శోభారాణి జగ్గంపేట శిథిలావస్థలో అటువంటి స్థలము మరియు హై స్కూల్ వెనుక ఉన్న స్థలము పరిశీలించి మెయిన్ రోడ్ లో ఉన్నటువంటి స్థలాన్ని రాజకీయ నాయకులకు అప్పగించడానికి ప్రయత్నం చేస్తున్నారు. బాలుర హాస్టల్ కొరకు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు స్టేట్ ఫర్ సోషల్ జస్టిస్ కేంద్ర మంత్రివర్యులు రాందాస్ అథవాలే గారి దృష్టిలో పెట్టగా 2024 -2025 వార్షిక బడ్జెట్లో హాస్టల్ నిర్మాణానికి పి యం ఎ జె ఎ వై నుండి నిధులు మంజూరు చేయించినారు స్థానిక శాసనసభ్యులు ఇప్పటికి వాటి కొరకు మాట్లాడకుండా ఎస్సీ పిల్లలే కదా ఎక్కడున్నా ఒకటే అని చెరువు ప్రక్కన స్థలాన్ని పరిశీలించి హాస్టల్ నిర్మాణానికి కృషి చేస్తున్నారు దీనిని వ్యతిరేకిస్తున్నాము అవసరమైతే దీనిపై పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతున్నామని పులి ప్రసాద్ అన్నారు

## ప్రతి ఇంటిలో ఆత్మీయ పలకరింపు ప్రతి హృదయంలో తెలుగుదేశం







**నంద్యాల జిల్లా,డోన్ ప్రతినిధి ఆగస్టు 5 ( అఖండభూమి న్యూస్ ):** నంద్యాల జిల్లా బేతంచెర్ల పట్టణంలో 9వ రోజు 9వ మరియు 10వ వార్డులో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్న డోన్ ఎమ్మెల్యే శ్రీ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి. తెలుగుదేశం పార్టీ చేపట్టిన 2 ఏళ్ల నమ్మకం -- సంక్షేమం, అభివృద్ధి ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం 9వ రోజు బేతంచర్ల పట్టణంలోని 9 మరియు 10వ వార్డ్ పరిధిలోని హనుమాన్ నగర్ ,సంజీవ్ నగర్ ప్రాంతంలో ప్రజల విశేష ఆదరణ మధ్య విజయవంతంగా సాగింది. అలాగే బేతంచర్ల మండలంలోని తలసీకుండా పాపసానికొండ మరియు హుసేనాపురం గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో గౌరవ డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొని ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుని వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు.ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రభుత్వ సేవలు ప్రతి ఇంటికీ చేరేలా పార్టీ శ్రేణులు మరింత చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

## పవన్ కళ్యాణ్ సేవా స్ఫూర్తితో ప్రతి మంగళవారం అన్నదానం -- తుమ్మలపల్లి రమేష్

డొక్కా సీతమ్మ క్యాంటీన్ ద్వారా 500 మందికి ఉచిత భోజనం





**కా, జగ్గంపేట అఖండ భూమి న్యూస్, ఆగస్టు 04:** జగ్గంపేట పట్టణంలోని పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డొక్కా సీతమ్మ క్యాంటీన్ ద్వారా మంగళవారం సుమారు 500 మందికి ఉచిత భోజనం అందించారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ, ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ప్రతి మంగళవారం నిరుపేదలు, కార్మికులు, అవసరమైన వారికి అన్నదాన కార్యక్రమాన్ని నిరంతరంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. సమాజానికి సేవ చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఇటువంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగిస్తామని అన్నారు. అనంతరం తుమ్మలపల్లి రమేష్ స్వయంగా భోజనం వడ్డించి, ప్రజలతో ఆప్యాయంగా మమేకమయ్యారు. ఈ కార్యక్రమం లో మాదారపు వీరబాబు, మరిసే రామకృష్ణ, గంధం శ్రీను,గాది నాగరాజు,ముత్యాల శ్రీను, గండికోట శ్రీను, ,డ్రిల్ మాస్టారు, పులి ప్రసాద్,గండికోట నాగేంద్ర,వీరమహిళలు మహేంద్రవాడ ఈశ్వరి, కొయ్యల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# తల్లిపాల వారోత్సవాలు



**త్రిపురాంతకం ఆగస్టు 04 అకండ భూమి:** ఎర్రగొండపాలెం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ త్రిపురాంతకం మండలం మేడ పి సెక్టార్ సూపర్వైజర్ మేడపి మెట్ట అంగన్వాడి సెంటర్ నందు మంగళవారం రోజు తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు మేడపి సూపర్వైజర్ దేవి హాజరై గర్భవతులను బాలింతలను పలువురు గ్రామస్తులు హాజరై ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రకృతి ప్రసాదించిన వరం అని తల్లిపాలలో కోవాస్త్రం అనే పదార్థం ఉంటుందని బిడ్డకు తల్లిపాలు మొదటి టీకా నిరోధక శక్తి పెరుగుదలలో తోడ్పడుతుందని ఆమె తెలిపారు బిడ్డతో పాటు తల్లికి కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగు తాయని ఆమె అసమావేశంలో వివరించారు ఈ కార్యక్రమానికి అంగన్వాడి కార్యకర్త జి అరుణకుమారి ఆయా కుమారి ఆశా వర్కర్ మాణిక్యమ్మ పాల్గొన్నారు

## సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జనవాణి కార్యక్రమం

జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జి సూర్యచంద్ర

జనవాణిలో 13 ఫిర్యాదులు స్వీకరణ



నాతవరం: ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో నాతవరం పార్టీ కార్యాలయంలో మంగళవారం జనవాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. గుమ్ముడుగొండ గ్రామానికి చెందిన అయినవరపు రామయ్యమ్మ తన స్థలాన్ని కొందరు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని ఫిర్యాదు చేశారు. ఈ అంశాన్ని వెంటనే తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లినట్లు సూర్యచంద్ర తెలిపారు. అదేవిధంగా రోడ్లు, పింఛన్లు, ఇళ్ల స్థలాలు, విద్యుత్ తదితర సమస్యలకు సంబంధించిన మొత్తం 13 ఫిర్యాదులు అందాయని, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. జనసేన అధ్యక్షుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు జనవాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు వెలగల వెంకటరమణతో పాటు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## దోర్నాల నుండి సున్నిపెంట ఆర్టీసీ బస్సులలో ప్రయాణించే ప్రయాణికులను శ్రీశైల ముఖ ద్వారం వద్ద ప్రయాణికులను దించేలాగా ఆర్టీసీ యాజమాన్యం ఏమైనా అనుమతులు ఇచ్చిందా








**సున్నిపెంట అఖండ భూమి న్యూస్ 4:** రోడ్డు రవాణాశాఖలడిపోలనుండి సుండి పెంటకు బస్సులు రావాలని శ్రీశైలం వెళ్లే బస్సులు ముఖద్వారం వద్దనే ప్రయాణికులను దించడం కారణాలు ఏంటో ఆర్టీసీ యాజమాన్యం డ్రైవర్ కండక్టర్లకు నిర్దేశం చేసి వారిపై చర్యలు తీసుకోవాలని టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు వై ఆశీర్వాదం ఏవైఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మయ్య మాట్లాడుతూ అనేక డిపోల నుండి అనేక జిల్లాల నుండి ఆర్టీసీ బస్సులు శ్రీశైల మహా పుణ్యక్షేత్రానికి బస్సులు నడుపుతుంది ప్రతి డిపోకు చెందిన బస్సు సున్ని పెంటకు వచ్చి శ్రీశైలం వెళ్లాలనే నిబంధనలు ఉన్నప్పటికీ ఇందుకు భిన్నంగా కొన్ని ఆర్టీసీ డిపోల బస్సుల డ్రైవర్లు నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారుప్రధానంగా విజయవాడ మంగళగిరి మడకశిరిర తిరుపతి. మార్కాపురం పొద్దుటూరు, ఇలా కొన్ని డిపోల బస్సులు శ్రీశైల దేవస్థానానికి నడుపుతుంది ఈ బస్సులు ప్రతి డిపోకు చెందిన బస్సు కూడా కచ్చితంగా సున్నిపెంటకు వచ్చి శ్రీశైలం వెళ్ళవలసి ఉంటుంది కానీ కొంతమంది ఆర్టీసీ డిపోల డ్రైవర్లు డీజిల్ ని ఆదా చేసుకునేందు కో మరెందుకు తెలియదు కానీ డ్రైవర్లు కనీసం సుండి పెంట వెళ్లేందుకు నిరాకరిస్తున్నారు ప్రయాణికులను ముఖ ద్వారం వద్ద దించేసి శ్రీశైలం వెళ్తున్నారు ఎవరైనా ప్రయాణికుడు వారిని గట్టిగా సున్నిపెంటకు ఎందుకు వెళ్ళదు మీ మీ డిపో లో కంప్లైంట్లు చేస్తాం అంటే అప్పుడు సున్నిపెంటకు రావడం జరుగుతుందని ఇలా జరుగుతుంది అని ఆర్టీసీ అధికారులకు మొరపెట్టుకున్న తూతూ మంత్రంగానే అధికారులు స్పందిస్తున్నారనిఆర్టీసీ బస్సులలో ప్రయాణించే ప్రయాణికులను ముఖ ద్వారం వద్ద దించి శ్రీశైలం వెళ్ళమని ఆర్టీసీ యాజమాన్యం ఏమైనా సదరు డిపో డ్రైవర్లకు ఆర్డర్స్ పాసు చేసిందా ఈ విషయం ఆర్టీసీ యాజమాన్యం ప్రజలకు ప్రయాణికులకుతెలపవలసిన అవసరం ఉందని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు

## శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న అన్న ప్రసాదా వితరణ పథకానికి భక్తుల విరాళం



**శ్రీశైలం అఖండ భూమి న్యూస్, 4:** డి.విష్ణు కుమార్, కృష్ణా జిల్లా వారు అన్నప్రసాద వితరణ పథకానికి విరాళంగా రూ. 1,00,000 /-లను అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు కె. అయ్యన్నకు అందజేశారు. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.

## నంద్యాల జిల్లా డోన్ మండలం ఎద్దుపెంట గ్రామం దళిత కాలనీ వాసులకు మంచి నీరు కోసం 3నెలలు నుండి అవస్థలు



**నంద్యాల జిల్లా,డోన్ ప్రతినిధి గణేష్ ఆగస్టు 5, (అఖండభూమి న్యూస్):** నంద్యాల జిల్లా డోన్ మండలం ఎద్దుపెంట గ్రామంలోని దళిత కాలనీ వాసులకు మంచి నీరు కోసం 3నెలలు నుండి అవస్థలు పడుతున్న పరిష్కారం చేయడం లో అధికారులు విఫలమయ్యారు, టీడీపీ వాళ్ళు కి బిల్లుల కోసం ట్యాంకర్లు తో అరకొర గా సరఫరా! శాశ్వత పరిష్కారం కోసం సిపిఐ సచివాలయం ముట్టడి చేస్తామని హెచ్చరించారు.నీటి సమస్య పరిష్కారం చేయకపోతే డోన్ మండల ఎంపీడీవో కార్యాలయం ముట్టడిస్తామని తెలియజేశారు.సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగ నాయుడు, నారాయణ డిమాండ్.ఈ కార్యక్రమం లో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎర్రిస్వామి, సిపిఐ నాయకులు కోయాలకొండ నాగరాజు, రైతు సంఘము కార్యదర్శి వరదరాజులు, ఖఅఎట కార్యదర్శి పృథ్వి కుమార్, గ్రామ సీనియర్ నాయకులు ఓబుళపురం వెంకట్రాముడు, జయరాముడు, సొంటే సుధాకర్, యాపదిన్నే శాఖ కార్యదర్శి పాపా రాయుడు, తదితరులు పాలొగొన్నారు.

## గింజర్తి విద్యార్థులు సమస్య జిల్లా కలెక్టర్ దృష్టికి తెలియజేస్తా...!

ధర్నా చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులతో ఎస్టీ కమిషన్ కమిటీ చైర్మన్ "మిరియాల శిరీషదేవి."



**కొయ్యూరు, అల్లూరి జిల్లా ఆగస్టు 04 (అఖండ భూమి న్యూస్):** తమ గ్రామ పాఠశాలలో చదువుతున్న 3,4 5 తరగతుల పిల్లలను సమీప మోడల్ ప్రైమరీ స్కూల్ పేరుతో విలీనం చేసి ఇక్కడ ఉన్న ప్రాథమిక పాఠశాల స్థాయిని నిర్వీర్యం చేయటం పట్ల గింజర్తి గ్రామ విద్యార్థుల తల్లిదండ్రులు ఎస్టీ కమిషన్ కమిటీ చైర్మన్ మరియు రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి కు విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు మంగళవారం కొయ్యూరు మండలంలోని పర్యటించిన ఎస్టీ కమిషన్ కమిటీ చైర్మన్ శిరీషదేవి మరియు ఆ కమిటీ సభ్యులు రేగం మాత్యలింగం లకు స్వయంగా తమ పిల్లల భవిష్యత్ పై తెలియజేశారు. గత ఏడాది లోనే గింజర్తి పాఠశాలలోనే కొనసాగుతున్న 3,4,5 తరగతుల విద్యార్థులను ఇక్కడ కు 2 కిలోమీటర్ల దూరంగా ఉన్న చింతలపూడికికి మార్చతంతో తమ పిల్లలు రోజు అనేక వ్యయ ప్రయాసలకు గురై నడిచి వెళ్లలేని పరిస్థితి నెలకొన్నట్లు ఎస్టీ కమిషన్ కమిటీ దృష్టికి తెలిపారు. దీనిపై స్పందించిన ఆమె మీ అభిప్రాయాన్ని మరియు పిల్లల పరిస్థితి పై జిల్లా కలెక్టర్ దృష్టికి తెలియజేసి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని ఎస్టి కమిషన్ కమిటీ మరియు రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్టీ కమిషన్ కమిటీ సభ్యులు రేగం మాత్యలింగం,ఎంపీపీ బడుగు రమేష్ బాబు, ఎం ఈ ఓ పాటి సింహాచలం పలువురు అధికార్లు పాల్గొన్నారు.

## బయలు వీరభద్రస్వామికి ప్రదోషకాల అభిషేకం



**శ్రీశైలం ఆగస్టు 04 (అఖండ భూమి న్యూస్):** లోకకల్యాణం కోసం దేవస్థానం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను జరిపించనున్నది. ప్రతీ మంగళవారం మరియు అమావాస్యరోజులలో బయలువీరభద్రస్వామివారికి ఈ విశేష అభిషేకం, అర్చనలను నిర్వహించబడుతున్నాయి. బయలువీరభద్రస్వామివారు శివభక్తగణాలకు అధిపతి. అదేవిధంగా శ్రీశైలక్షేత్రపాలకుడుగా క్షేత్రానికి ఆరుబయట ఉండి, ఎటువంటి ఆచ్ఛాదన, ఆలయం లేకుండగా బయలుగా దర్శనమిస్తాడు కనుక ఆయనకు బయలువీరభద్రస్వామి అని పేరు వచ్చింది. ప్రసన్నవదనంతో కిరీట మకుటాన్ని కలిగి దశభుజుడైన స్వామివారు పది చేతులలో వివిధ ఆయుధాలతో దర్శనమిస్తాడు. స్వామివారికి క్రిందివైపున కుడివైపు దక్షుడు, ఎడమవైపు భద్రకాళి దర్శనమిస్తారు. ఈ స్వామిని దర్శించినంత మాత్రానే ఎంతటి క్లిష్ట సమస్యలైనా తొలగిపోతాయని, వ్యాధులు నశించి ఆయురారోగ్యాలు చేకూరుతాయని ప్రసిద్ధి. ముఖ్యంగా ఆగమసంప్రదాయంలో క్షేత్రపాలక పూజకు చాలా విశేషస్థానం ఉంది. క్షేత్ర పాలకుడికి పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయం,బాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు. మంగళవారం, ఆదివారం మరియు అమావాస్య రోజులలో చేసే వీరభద్రపూజ అనేక ఫలితాలు ఇస్తుందని ఆగమశాస్త్రాలు చెబుతున్నాయి. ఈ స్వామిపూజతో సకలగ్రహ అరిష్టదోషాలు, దుష్టగ్రహపీడలు తొలగిపోతాయి. అదేవిధంగా సంతానం, ఐశ్వర్యం మొదలైన అనేక శుభఫలితాలు చేకూరుతాయి. ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ, బిల్వోదకం, కుంకుమోదకం, హరిద్రోదకం, భస్మోదకం, గంధోదకం, పుష్పోదకం, శుద్ధజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరుగుతుంది.

# నందీశ్వరస్వామికి విశేషపూజ



**శ్రీశైలం ఆగస్టు 04 (అఖండ భూమి న్యూస్):** లోక కల్యాణం కోసం దేవస్థానం ఆలయ ప్రాంగణంలో నందీశ్వర స్వామికి శనగల బసవన్న స్వామివారికివిశేషార్చనలను నిర్వహించనున్నది. ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా సర్కారీసేవగా ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ప్రదోషకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరుగుతోంది. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతుంది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకుమహాగణపతిపూజను జరిపించబడుతుంది. ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, ఫలోదకాలతో హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువర్ణోదకం మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది. వృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత నందీశ్వరస్వామివారికి నూతనవస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనలను చేస్తారు. అనంతరం నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది. చివరగా స్వామికి నివేదన సమర్పించబడుతుంది.

## కాకరపాడు-కొయ్యూరు డబల్ రోడ్డు, గ్యాస్ గోడౌన్ మంజూరుకు కృషి చేయాలి!

ఎస్టీ కమిషన్ కమిటీ చైర్మన్ మిరియాల శిరీష దేవిని కోరిన ఎంపీపీ "రమేష్ బాబు."



**కొయ్యూరు, అల్లూరు జిల్లా ఆగస్టు 04 (అఖండ భూమి న్యూస్):** మూడు దశాబ్దాల క్రితం నుంచి రోడ్డు వెడల్పులేక మండల కేంద్రమైన కొయ్యూరు - కాకరపాడు మధ్య ప్రధాన రహదారి నిర్మాణానికి నిధుల మంజూరు చేయక నిత్యం ప్రయాణించే వాహనదారులు, ప్రజలు, అధికార్లు తీవ్ర ఇబ్బందులు ఎదురుకొంటున్నారని దీనికి పూర్తి స్థాయిలో ఉండేందుకు డబల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎంపీపీ బడుగు రమేష్ బాబు కోరారు. కొయ్యూరు మండలంలో మంగళవారం పర్యటించిన ఎస్టీ కమిషన్ కమిటీ మరియు రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవిని కలిసి ఎంపీపీ కొన్నేళ్లుగా డబల్ రోడ్డు సౌకర్యంలేక పడుతున్న పరిస్థితి కమిషన్ చైర్మన్ కు వివరించారు. అలాగే 33 పంచాయితీలు కలిగి ఉన్న కొయ్యూరు మండలానికి సుమారు ఏబై వేల కు పైనే గ్యాస్ కనక్షన్లు ఉన్నా గత ఇరవై ఏళ్లుగా కొయ్యూరు మండల కేంద్రంలో ప్రత్యేక గ్యాస్ గోడౌన్ ఏర్పాటు చేయాలని కోరామని దీనిపై ఎస్టీ కమిషన్ కమిటీ శిరీషదేవి ఈ ప్రాంత ప్రజల నిత్యవసరమైనటువంటి గ్యాస్ గోడౌన్ ఏర్పాటు కు తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీపీ రమేష్ బాబు కోరారు.

## గిరివిద్యార్థులకు నాణ్యమైన భోజనం - విద్య అందించాలి...!

కేజీబీవీ, గిరిజన సంక్షేమ పాఠశాలలో ఎస్టీ కమిషన్ కమిటీ చైర్మన్ "మిరియాల శిరీషదేవి" ఆకస్మిక తనిఖీ.



**కొయ్యూరు, అల్లూరి జిల్లా ఆగస్టు 04 (అఖండ భూమి న్యూస్):** గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు నిత్యం నాణ్యతతో కూడిన భోజనాలను (రోజువారి మెనూ ప్రకారం) అందించాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ కమిటీ చైర్మన్ మరియు రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి అన్నారు. మంగళవారం బాలికల గిరిజన సంక్షేమ శాఖ పాఠశాల కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేశారు. కేజీబీవీ స్టాక్ రూమ్ లో నిల్వ ఉన్న కూరగాయలను పరిశీలించిన కమిటీ కేజీబీవీ పాఠశాల నుండే అల్లూరి జిల్లా సమగ్ర శిక్ష ఏపీసీ స్వామినాయుడు కు ఫోన్ చేసి కస్తూరీ భా పాఠశాల మరియు కళాశాల విద్యార్థినీలకు అందించే భోజనాన్ని ఏ రోజైనా తనిఖీ చేశారా. అనిప్రశ్నించారు. అలాగే ఇక్కడ పర్యవేక్షణ లేక మెండర్ పాఠశాలలకు నిత్యవసర సరుకులు తోపాటు కూరగాయలు వేసే వ్యక్తి నాణ్యమైన సరుకులు పాఠశాలలకు వెయ్యాలని ఆమె ఏపీసికి సూచించారు. కిచెన్ రూమ్ లో శుభ్రత పాటించాలని లేకపోతేరోగాలు వచ్చే అవకాశం ఉందని ఎస్టీ కమిషన్ కమిటీ శిరీషదేవి ఏపీసీ కి తెలిపారు. అనంతరం భోజన సౌకర్యం పై పిల్లలను అడిగితెలుసుకోగా నాణ్యమైన భోజనం పెడుతున్నారని విద్యార్థులు తెలిపారు. ఈ ఎస్టీ కమిషన్ కమిటీ చైర్మన్ఆకస్మిక తనిఖీలో స్థానిక విద్యా శాఖ అధికారి సింహాచలం పలువురు అధికారులు పాల్గొన్నారు.అనంతరం స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలను ఎస్టీ కమిషన్ చైర్మన్ కమిటీతనిఖీ చేశారు. ఇక్కడ పాఠశాల హెచ్ ఎం, డిప్యూటీ వార్డెన్ ను కలిసి విధ్యార్థులకు శుభ్రత తో కూడిన ఆహారాన్ని అందించాలని,సకాలంలో విద్యా, ఆరోగ్య సంరక్షణ కల్పించాలని ఎస్టీ కమిషన్ చైర్మన్ శిరీషదేవి ఆదేశించారు.ఈ పర్యటనలో ఎస్టీ కమిషన్ సభ్యులు రేగం మాత్యలింగం, ఏపీఐఐసి డైరెక్టర్ జి పెద్దిరాజు, ఏపీ స్టేట్ కార్పొరేషన్ ఫైనాన్స్ డైరెక్టర్ షేక్ సుభాన్, ఏపీ అసెంబ్లీ జాయింట్ సెక్రెటరీ సుబ్బారెడ్డి, ఏపీ అసెంబ్లీ అసిస్టెంట్ సెక్రటరీ నాగమున్నయ్య,పలువురు అధికారులు, నాయకులు . పాల్గొన్నారు.

## చీరాలలో సీఎం చంద్రబాబు పర్యటన విజయవంతానికి సన్నాహక సమావేశం

సభా వేదిక, హెలిప్యాడ్ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి కొలుసు పార్థసారథి





**చిలకలూరిపేట ఆగస్టు 04 (అఖండ భూమి న్యూస్):** ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చీరాల పర్యటనను విజయవంతం చేసేందుకు విస్తృత స్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే ఎం.ఎం. కొండయ్య అధ్యక్షతన చీరాల టీడీపీ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో బాపట్ల జిల్లా ఇన్చార్జి మంత్రి కొలుసు పార్థసారథి, జిల్లా టీడీపీ అధ్యక్షుడు సలగల రాజశేఖర్, చీరాల నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు, చిలకలూరిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ షేక్ కరిముల్లా లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'నేతన్న నేస్తం' పథకం రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని ఈ నెల 7న చీరాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి చేనేత కుటుంబానికి ఏటా రూ.25 వేల ఆర్థిక సహాయాన్ని నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నామని, చేనేత కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీతో పాటు అధికార యంత్రాంగంతో కలిసి సభా వేదిక, హెలిప్యాడ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు.తర్వాత నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి కొలుసు పార్థసారథి, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వ్యాఖ్యలు, వైసీపీ నేతల వ్యవహార శైలిపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలి

ఎమ్మెల్యే శ్రీ తాటిపర్తి చంద్రశేఖర్





**మార్కాపురం జిల్లా పెద్ద దోర్నాల ఆగస్టు 04 (అఖండ భూమి న్యూస్):** డీఎస్సీ ప్రక్రియలో జరిగిన అక్రమాలపై తక్షణమే సీబీఐ దర్యాప్తు జరిపించాలని ఎర్రగొండపాలెం శాసనసభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ లి డిమాండ్ చేశారు. డీఎస్సీ నిర్వహణలో జరిగిన లోపాలపై నైతిక బాధ్యత వహిస్తూ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని ఆయన కోరారు.మంగళవారం ఎర్రగొండపాలెంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఆయన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంద్రశేఖర్ మాట్లాడుతూ... డీఎస్సీ పరీక్షల నిర్వహణ, ఫలితాల విడదలలో తీవ్ర అవకతవకలు జరిగాయని, దీనివల్ల వేలాది మంది నిరుద్యోగ అభ్యర్థుల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడగా తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా నాయకులు దొండేటి నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ బాధితులకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగేంత వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తరపున నిలబడి పోరాడుతుందని స్పష్టం చేశారు. దోర్నాల మండల వైయస్సార్ పార్టీ కన్వీనర్ గంట వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ అక్రమాలకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, లోకేష్ రాజీనామా చేసేవరకు తమ నిరసనలు ఆపేది లేదని హెచ్చరించారు మీటింగ్ లో ముఖ్య నాయకులు మాట్లాడటం జరిగింది .ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో నియోజకవర్గానికి చెందిన వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు, అన్ని విభాగాల నాయకులు,మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మద్దతు తెలిపారు.

## డయల్-112 దుర్వినియోగం, న్యూసెన్స్ పై 3 గురిపై కేసు నమోదు

సామాజిక సేవా శిక్ష విధించిన కోర్ట్



**గోకవరం ఆగస్టు 04 (అఖండ భూమి న్యూస్):** గోకవరం పోలీస్ స్టేషన్ పరిధిలో అత్యవసర సేవ డయల్-112 సేవను దుర్వినియోగం చేసిన, బహిరంగ ప్రదేశంలో న్యూసెన్స్ సృష్టించిన 3 గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, న్యాయస్థానం ఎదుట హాజరుపరిచగా, నిందితులకు 3 రోజుల సామాజిక సేవ (జశీఎఎబఅఱ్‌ఎ ఐబ్‌ఎ) శిక్ష విధించినట్లు గోకవరం ఎస్సై వి. ఎన్.వి. పవన్ కుమార్ మంగళవారం తెలిపారు. కోర్టు ఆదేశాల మేరకు ఎస్సై పర్యవేక్షణలో నిందితులతో గోకవరం థానా సెంటర్ వద్ద ట్రాఫిక్ విధులు నిర్వహింపజేసి, వారితో రహదారి భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు రోడ్డు భద్రత నియమాలతో కూడిన ప్లకార్డులను ప్రదర్శింపజేశారు. ఈ సందర్భంగా ఎస్సై పవన్ కుమార్ మాట్లాడుతూ, ప్రజల ప్రాణాలు మరియు ఆస్తుల రక్షణ కోసం పనిచేసే డయల్-112 అత్యవసర సేవలను ఎట్టి పరిస్థితుల్లోనూ దుర్వినియోగం చేయరాదని తెలిపారు. దానివలన నిజంగా అత్యవసర పరిస్థితుల్లో ఉన్న బాధితులకు సహాయం ఆలస్యం జరిగే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. అలాగే ప్రజా ప్రదేశాల్లో న్యూసెన్స్ సృష్టించడం చట్టరీత్యా శిక్షార్హమని, ఇటువంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## గిరిజన ప్రాంత ఆలయాల అభివృద్ధి ఒక సామాజిక బాధ్యతే

గుడ్లపల్లి సీతారాముల ఆలయానికి రూ.10 వేల విరాళం అందించిన రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి





**కొయ్యూరు అల్లూరి జిల్లా ఆగస్టు 04 (అఖండ భూమి న్యూస్):** మన్యంలో అన్ని ఆలయాల అభివృద్ధి సామాజిక బాధ్యతగా పౌరులు ముందుకు సాగాలని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. రాజవొమ్మంగి ఆమె క్యాంపు కార్యాలయంలో మంగళవారం అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం గుడ్లపల్లి గ్రామస్తులు సీతారాముల ఆలయ అభివృద్ధి కొరకు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆమె తన వంతుగా ఆలయ నిర్వహణ అభివృద్ధి కోసం సహాయంగా రూ.10,000 లు నగదును ఆలయ కమిటీకి అందించారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన్యంలో ఎలాంటి మత విద్వేషాలు లేకుండా అందరూ సఖ్యతగా ఉండాలన్నారు. ఏ మతమైన మనమంతా భారతీయులం అన్న భావన మనలో ఉండాలన్నారు. సర్వ మతాలను గౌరవించాల్సిన నైతిక బాధ్యత అందరిపై ఉందన్నారు. దేవుని ప్రార్థనలతో పాటు ఆలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆమె కోరారు. గిరిజన ప్రాంతాల్లోని పుణ్యక్షేత్రాలను మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం తరఫున తగిన సహాయ సహకారాలు కొరకు విన్నవిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, పెద్దలు కూటమి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## పంట వేసిన ప్రతి ఒక్క రైతు పంట నమోదు తప్పనిసరి. ఏవో రామమ్మ



**మాచవరం ఆగస్టు 04 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలంలోని అన్ని గ్రామాల్లో పంట వేసిన రైతులు తప్పనిసరిగా ఆయా రైతు సేవా కేంద్రాల్లో పంట నమోదు చేసుకోవాలని మాచవరం మండలం వ్యవసాయ అధికారి కే రామమ్మ సూచించారు. మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మాచవరం మండలం కొత్తపాలెం తురకపాలెం గ్రామాల్లో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో రామమ్మ మాట్లాడుతూ ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకానికి సంబంధించి కంది మిరప పంటలకు ఈనెల 15వ తేదీ వరకు గడువు పొడిగించాలని రైతుల గమనించాలన్నారు ప్రతి రైతు మీరు వేసిన ప్రతి ఎకరాకు పంటకు భీమా చేయించుకోవాలని సూచించారు అలాగే కౌలుకు చేసుకునే ప్రతి రైతు కౌ లు గుర్తింపు కార్డులను కూడా తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులు పాల్గొన్నారు. ముందుగా గ్రామాల్లోని రైతులు వేసిన పలు పంటలను పరిశీలించి వారికి సూచనలు సలహాలు అందజేశారు

## డోన్ మండలంలో నాలుగు రోజులపాటు విద్యుత్ త్రీఫేస్ కరెంట్ సమయం మార్పు.. మరియు విద్యుత్ అంతరాయం

**నంద్యాల జిల్లా,డోన్ ప్రతినిధి గణేష్, ఆగస్టు 04 (అఖండ భూమి న్యూస్):** ఆగస్టు 5 తేదీ నుండి 8 తారీకు వరకు డోన్ మండలంలోని గుండాల మల్యాల సబ్ స్టేషన్ ల పరిధిలోని కొట్రాయి, కొత్త బురజు, యాపదినే ఫీడర్ల కింద విండ్ పవర్ 33ఎజ లైన్ క్రాసింగ్ పనులు జరుగుతున్నందున కొట్రాయి, కొత్త బురుజు, తిరునాంపల్లి మరియు ధర్మపురం , యాపదినే గ్రామ రైతులకు ఇచ్చే త్రీఫేస్ కరెంటు తెల్లవారుజామున 3:00 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు మరియు ఉదయం 8:00 గంటల నుంచి మధ్యాహ్నం 2:00 గంటల వరకు ఇవ్వడం జరుగుతుందని అలాగే ఈ గ్రామాలకు మధ్యాహ్నం 2:00 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని రూరల్ ఏఈ నాగేశ్వర రెడ్డి తెలియజేశారు. రైతులు గమనించవలసిందిగా కోరడమైనది.

## మున్సిపాలిటీ పరిధిలో44192 ఓట్లతో ముసాయిదా ఓట్ల జాబితా విడుదల

మున్సిపల్ కమిషనర్ శ్రీవాసరావు



**మాచవరం ఆగస్టు 04 (అఖండ భూమి న్యూస్):** పిడుగురాళ్ల మున్సిపాలిటీ పరిధిలోని ప్రత్యేక ముమ్మర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ అనంతరం భారత ఎన్నికల సంఘం ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేసిందని, 44192 ముసాయిదా ఓట్ల జాబితా విడుదల అయిందని మున్సిపల్ కమిషనర్ ఐ శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మున్సిపాలిటీ పరిధిలో 54999 ఓట్లు ఉన్నాయని, ఇప్పుడు 44192 ఉన్నాయి అని ఆయన తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని 10087 ఓట్లను తొలగించడం జరిగిందని, తొలగించిన ఓట్లు మరణాలు, వలసలు, ధ్వంద్వ నమోదు ఉన్న పేర్లను తొలగించడం జరిగిందని అయన అన్నారు. ముసయిదా ఓట్ల జాబితాను మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి పోలింగ్ స్టేషన్లో ఉంచడం జరుగుతుందని, బి.ఎల్. ఓ ల ద్వారా ఆయా పార్టీల బి.ఎల్. ఏ లను కలుపుకొని నూతన ముసయిదా జాబితాను పబ్లికేషన్ చేసి ఓటర్లకు అందుబాటులో ఉండేలా చూడవలసిందిగా ఇప్పటికే బి. ఎల్. ఓ లను ఆదేశించడం జరిగిందని అయన తెలిపారు. జులై 31 నుండి ఆగష్టు 30 వరకు ఓటర్ల జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే అభ్యంతరాల స్వీకారణ చేపట్టడం జరుగుతుందని, ఆగష్టు 30 వరకు క్లెయిమ్ లు, అభ్యంతరాలకు ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించింది. స్వీకరించిన అభ్యంతరాలను సెప్టెంబర్ 28 కల్లా పరిష్కారం చేయడం జరుగుతుందని, అనంతరం అక్టోబర్ 3న తుది ఓటర్ జాబితా ప్రచురణ అవుతుందని అయన తెలిపారు.

## బేతంచెర్ల హుస్సేనాపురం గ్రామంలో 22 కుటుంబాలు వైస్సార్సీపీ పార్టీని వీడి టీడీపీ లో చేరిక





**నంద్యాల జిల్లా,డోన్ ప్రతినిధి గణేష్, ఆగస్టు 04 (అఖండ భూమి న్యూస్):** బేతంచర్ల మండల అధ్యక్షులు ఏల్ల నాగయ్య మరియు బందకటి వెంకటేశ్వరరెడ్డి గారి ఆధ్వర్యంలో బేతంచర్ల మండలంలోని హుస్సేనాపురం గ్రామానికి చెందిన దాదాపు 22 కుటుంబాలు వైఎస్సార్సీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు.ఈ సందర్భంగా డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి హర్షపూర్వకంగా ఆహ్వానించారు.రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం మరియు డోన్ ఎమ్మెల్యే అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు మరియు సంక్షేమ పథకాలపై విశ్వాసంతోనే ప్రజలు పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కేవలం ఒక టిడిపి పార్టీతోనే చంద్రబాబుతోనే సాధ్యమవుతుందని వెల్లడించారు..

## ప్యాపిలి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ను సందర్శించిన జిల్లా నోడల్ అధికారి



**నంద్యాల జిల్లా,డోన్ ప్రతినిధి గణేష్, ఆగస్టు 04 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం, ఎన్ సి డీ సి డీ జిల్లా నోడల్ అధికారి అనిలకుమార్ రెడ్డి ప్యాపిలి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ను సందర్శించి ఆశ సమీక్ష సమావేశం లో అసంక్రామిక వ్యాదుల సర్వే, స్క్రీనింగ్ ను పరిశీలించి,4 రోజుల లో క్వాలిటీ, కరెక్టునేస్ తో పూర్తి కావాలని ఆదేశించారు. రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం ను గురించి శిక్షణ ఇస్తూ అంగన్వాడీ కేంద్రం ల లో, పాఠశాల లో అవుట్ రీచ్ ప్లాన్ చేసి,4డీస్, (పుట్టుక తో వచ్చే లోపాలు, లోపాలు (పోషకహర ), వ్యాదులు, అబివృద్ధి జాప్యం,కొత్తగా హైపర్ టెన్షన్, డయాబేటిక్, మూత్రపిండాలు , సెల్ ఫోన్లు మొదలగు 38 కండిషన్స్ గురించి స్క్రీనింగ్ చేయాలనీ, గుర్తించిన కేసులను జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లోని డీ ఈ ఐ సి (డిస్ట్రిక్ట్ ఎర్లీ ఎంటర్వెన్స్ సెంటర్ ) కు రెఫెర్ చేయాలని తెలపడం జరిగింది. కార్యక్రమం లో వైద్యాధికారి డాక్టర్. రాహుల్, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ రాఘువేంద్ర గౌడు,పర్యవేక్షకులు మనోహర్ రెడ్డి, సరోజ, శ్రీనివాస్ ఎం ఎల్ ఎచ్ పి లు, ఏ ఎన్ ఎం లు, రోజా, ప్రసన్న,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎంవిఆర్పియస్ కరపత్రాలు విడుదల



**నంద్యాల జిల్లా బ్యూరో ఇంచార్జి మధు కోవెలకుంట్ల ఆగస్టు 04 (అఖండ భూమి న్యూస్):** వాల్మీకుల ఎా పునరుద్దరనపై పాలకుల నిర్లక్షాన్ని నిరసిస్తూ ఈ నెల 14న ప్యాపీలి జాతీయ రహదారిపై జరుగు నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చెయ్యాలని గ్రామాల నుండి భారీఎత్తున తరలి రావాలని పిలుపునిస్తూ ఈ రోజు కోవెలకుంట్ల మండలం రేవన్నూరు గ్రామంలో కరపత్రాలు విడుదల చేసిన ఎంవిఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు బోయపులికొండన్న ,ప్రధాన కార్యదర్శి పొట్టేండ్ల వెంకట సుబ్బయ్య,సీనియర్ నాయకులు తలారి నాగరాజు, వీరకుమార్ , శ్రీరాములు , వీర ప్రసాదు, పుల్లయ్య , కొండన్న , రమణ , దేవయ్య,రాజు,సురేష్, నాగార్జున, నాగేంద్ర, వెంకటేశ్వర్లు, రఘురాముడు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్పీల ఐక్యతే పొదుపు సంఘాల బలోపేతానికి నిజమైన పునాది : ప్రత్తిపాటి

మహిళా సాధికారత, ఆరోగ్యం , విద్య, ప్రభుత్వ పథకాలపై పొదుపు సంఘాల సభ్యుల్లో అవగాహన పెంచాల్సిన బాధ్యత ఆర్పీలదే

రుణాల దుర్వినియోగం, బాధ్యతారాహిత్య విధి నిర్వహణను సహించేది లేదు

ఎస్.హెచ్.జీ సభ్యులు కూడా ప్రభుత్వ పథకాల ప్రచారంలో భాగస్వాములు కావాలి

పట్టణ ఆర్పీలకు ప్రత్తిపాటి దిశానిర్దేశం





**చిలకలూరిపేట ఆగస్టు 04 (అఖండ భూమి న్యూస్):** రీసోర్స్ పర్సన్లు (ఆర్పీలు) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పొదుపు సంఘాల బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషిచేయాలని, సంఘాల గుర్తింపు, ఉనికి, ఆర్థిక స్థిరత్వానికి తమవంతు సహాయ సహకారాలు అందించాలని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కమిటీ హాల్లో జరిగిన పట్టణ ఆర్పీల ప్రత్యేక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్పీలతో మాట్లాడిన ప్రత్తిపాటి.. వారికి పలు సూచనలు చేశారు.

పారదర్శక, అవినీతి రహిత సేవలతో ఆర్పీలు, పొదుపు సంఘాల బలోపేతానికి శ్రమించాలి

గత ప్రభుత్వంలో ఆర్పీలు, యానిమేటర్లు చేసిన తప్పులు, ఈ ప్రభుత్వంలో పునరావృతం కావడానికి వీల్లేదని, ప్రజా ప్రభుత్వంలో పారదర్శక, అవినీతి రహిత సేవలతో ఆర్పీలు, పొదుపు సంఘాల బలోపేతానికి శ్రమించాలని ప్రత్తిపాటి సూచించారు. మహిళా సాధికారత, ఆరోగ్యం, విద్య, ఆర్థిక భద్రతపై పొదుపు సభ్యుల్ని సమర్థవంతంగా ముందుకు నడిపించాలని,, ప్రతి అంశంలో వారికి స్పష్టమైన అవగాహన ఉండేలా చూడాల్సిందీ ఆర్పీలేనని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. ఆర్పీల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం ఎప్పుడూ తాత్సారం చేయదని, గత ప్రభుత్వంలోలా వ్యక్తిగత ప్రయోజనాలు ఆశించకుండా, ప్రతి ఒక్కరూ సంఘాల బలోపేతంపైనే దృష్టి పెట్టాలని ప్రత్తిపాటి సూచించారు. ఈ సందర్భంగా కొందరు నూతన ఆర్పీలు తమకు కొన్ని నెలలుగా జీతభత్యాలు అందడం లేదని ప్రత్తిపాటికి తెలియచేయగా, ఆయన వెంటనే ఉన్నతాధికారులతో మాట్లాడారు. సాంకేతిక సమస్యలే అందుకుకారణమని తెలుసుకున్న ప్రత్తిపాటి, వాటిని వెంటనే పరిష్కరించి, ఆర్పీల బకాయిలు వెంటనే అందచేయాలని అధికారుల్ని ఆదేశించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు కూడా ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం చేపట్టాలని, మహిళల్లో, సమాజంలో వారికి ఉండే ప్రత్యేక గుర్తింపు, ప్రభుత్వానికి ఉపయోగపడాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, పిడి మురళి కృష్ణ, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, నెల్లూరి రంజిత్, టీడీపీ ముల్లా కరిముల్లా, కొత్త కోటేశ్వరరావు, మౌలాలి, సియంయం పద్మజ టీడీపీ నాయకులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉంటూ తమ భవిష్యత్తును ఉజ్వలం చేసుకోవాలి. సీఐ అజయ్ కుమార్

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈవ్ టీజింగ్, ట్రాఫిక్ నిబంధనలు,ఫోక్స్ చట్టం,మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన పోలీసు అధికారులు.



**ఎర్రగొండపాలెం,ఆర్ సి ఇంచార్జ్ చందు,ఆగస్టు 04 (అఖండ భూమి న్యూస్):** సమాజంలో నేడు యువత తప్పుడు వ్యసనాలకు బానిస అవుతూ తమ ఉజ్వలమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు.పోలీసు అధికారులు ఇటువంటి కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపుతూ అనేక విధాల చర్యలు చేపడుతున్నారు.ఇందులో భాగంగా మంగళవారం నాడు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సీఐ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ అజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో యువత చెడు వ్యసనాలకు బానిసలుగా మారి చదువు పట్ల నిర్లక్ష్యం వహిస్తూ తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటూ తల్లిదండ్రులకు కడుపుకోత మిగులుస్తూ అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని,ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా మైనర్లు వాహనాలు నడుపుతూ ఎదుటివారి ప్రాణాలను హరిస్తూ తమ ప్రాణాలు కోల్పోతూ తల్లిదండ్రులకు శోకం మిగులుస్తున్నారని అన్నారు.యువత ఇటువంటి అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉంటూ సామాజిక స్పృహ కలిగి మంచి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కోరారు.అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో సైబర్ నేరాలకు పాల్పడే వారిపట్ల జాగ్రత్త వహించాలని,మొబైల్ ఫోన్లలో మోసపూరితమైన యాప్ ల పట్ల జాగ్రత్తగా ఉంటూ ఎటువంటి అనుమానం కలిగిన వెంటనే పోలీసు అధికారులకు సమాచారం అందించాలని ఆయన కోరారు.ఈవ్ టీజింగ్ పేరుతో తోటి విద్యార్థుల పట్ల ఎవరైనా హింసాత్మకంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని,సహ విద్యార్థి,విద్యార్థినీల పట్ల స్నేహభావం కలిగి ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ ఎం దేవకుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల 6 వ తేదీన మాచవరంలో రెవిన్యూ సమస్యల పరిష్కార వేదిక. తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు

హాజరుకానున్న ఎమ్మెల్యే యరపతినేని



**మాచవరం ఆగస్టు 04 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలంలో ఈనెల 6 వ తేదీ న మాచవరం తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో రెవెన్యూ సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు మాచవరం మండల తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు మంగళవారం తెలిపారు ఈ కార్యక్రమానికి గురజాల సీనియర్ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు, గురజాల రెవిన్యూ డివిజనల్ అధికారి మురళీకృష్ణ హాజరవుతారన్నారు మండల పరిధిలోని ప్రజల నుండి భూ సంబంధిత మరియు ఇతర రెవిన్యూ సమస్యలపై వినతి పత్రాలు స్వీకరిస్తామన్నారు వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేయడం జరుగుతుందన్నారు. మండలంలోని అన్ని గ్రామాల రైతులు ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు కోరారు

## మంద సత్యానందానికి నివాళులర్పించిన పలువురు ప్రముఖులు



**బోనకల్ ఆగస్టు 07 (అఖండ భూమి న్యూస్):** బోనకల్లు మండలం గోవిందపురం (ఎల్) గ్రామానికి చెందిన విజన్ ఆంధ్ర పత్రిక విలేఖరి మంద సత్యానందం సోమవారం రాత్రి బోనకల్ రైల్వే బ్రిడ్జి వద్ద రోడ్డు ప్రమాదంలో మరణించారు.సత్యానందం పార్థివ దేహాన్ని మంగళవారం గోవిందపురం లోని వారి స్వగృహం వద్ద ప్రజల సందర్శనార్థం ఉంచారు. మంద సత్యానందం పార్థివ దేహాన్ని పలువురు ప్రముఖులు దర్శించి పూలమాలతో నివాళు లర్పించి,శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సిపిఎం ఖమ్మం జిల్లా మాజీ కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు పెద్ద బీరవల్లి సర్పంచ్ చింతలచెరువు కోటేశ్వరరావు, సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాల్ రావు సత్యానందం పార్థివ దేహం పై పూలమాల వేసి నివాళులర్పించారు. మంద సత్యానందం పార్టీవ దేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో వివిధ పార్టీల నాయకులు ఉన్నారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కిలారు సురేష్, మధిర డివిజన్ కమిటీ సభ్యులు బంధం శ్రీనివాసరావు, జొన్నలగడ్డ సునీత, తెల్లాకుల శ్రీనివాసరావు, మండల కమిటీ సభ్యులు దొండపాటి సత్యనారాయణ, గుగులోతు నరేష్, పసుపులేటి నరేష్ , కారంగుల చంద్రయ్య, కొమ్మినేని నాగేశ్వరరావు, కెవిపిఎస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి నందిపాటి మనోహర్ , కెవిపిఎస్ బోనకల్ మండల నాయకులు కొమ్ము శ్రీనివాసరావు,కర్లకుంట నరేష్, ఉప్పర శ్రీను, ఏసుపోగు బాబు, గోవిందాపురం సిపిఎం నాయకులు మాదినేని వీరభద్రం, మాదినేని రామచంద్రరావు, కళ్యాణపు బుచ్చయ్య, కళ్యాణపు శ్రీనివాసరావు, వల్లంకొండ సురేష్ , ఖమ్మం జిల్లా యుటిఎఫ్ నాయకులు వల్లం కొండ రాంబాబు,బోనకల్ మండలంలోని పత్రిక విలేకరులందరూ, గోవిందపురం గ్రామంలోని ప్రజలందరూ పార్టీలకతీతంగా మంద సత్యానందం పార్థివదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు.

## చద్మల్ తండాలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఆగస్టు 07 (అఖండ భూమి న్యూస్):** జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మంగళవారం చర్మల్ తండా గ్రామంలో తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని కార్యక్రమం నిర్వహించారు. తల్లిపాల ఔన్నత్యం గొప్పదనం , ముర్రుపాలు వాటి విలువలు, పోషక విలువలను గురించి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా బేటి బచావో, బేటి పడావో పథకంలో భాగంగా ఆడపిల్లల జనన అభివృద్ధి కోసం ఇన్ఫాంట్ బేబీ కిట్టును గ్రామంలో ఆడపిల్లలను ప్రసవించిన వారికి అందజేశారు. ఈ కార్యక్రమం మన జిల్లాలో ఈ గ్రామంలోని గ్రామీణ స్థాయిలో ప్రారంభించడం ప్రథమమని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఈ కార్యక్రమాన్ని మా గ్రామంలో నిర్వహించారు. నాకు చాలా ఆనందంగా ఉందని ఆడపిల్లల పుట్టుక, వారి గౌరవం , అభివృద్ధి కోసం గ్రామీణులందరం కృషి చేస్తామని తెలియజేశారు. ఈ గ్రామం ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది , సూపర్వైజర్ వినోదిని ,గ్రామ ప్రజలు, పెద్దలు ,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగా జాతీయ పథకాన్ని విజయవంతం చేయాలి





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఆగస్టు 07 (అఖండ భూమి న్యూస్):** హర్ గర్ తిరంగా సన్నాహక సమావేశంలో భాగంగా బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు అధ్యక్షతన బీజేపీ జిల్లా పదాధికారుల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమ జోనల్ ఇంచార్జి రంజిత్ మోహన్ మాట్లాడుతూ జాతీయ భావం పెంపొందించే ఉద్దేశంతో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ప్రతి ఇంటిపై జాతీయ జండా ఎగరవేసే విధంగా బీజేపీ కార్యకర్తలు యువత నీ, మహిళలను, విద్యార్థులను జాగృతం చేయాలని పిలుపునిచ్చారు. మండల కేంద్రాల్లో, అసెంబ్లీ ల వారిగా, జిల్లా కేంద్రంలో తిరంగా ర్యాలీ లు నిర్వహించాలని అన్నారు. స్వాతంత్ర్య చరిత్ర, స్వాతంత్రం కోసం అమరులైన పోరాట యోధుల జీవిత చరిత్ర ఇప్పటి యువతకి తెలియజేయాల్సిన అవసరం ఉందని, అమరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి ఇంటిపై జాతీయ పథకాన్ని ఆవిష్కరించాలని తెలిపారు.

## చండూరును వ్యసన రహితంగా తీర్చిదిద్దడమే లక్ష్యం - చండూరు వాలా టీమ్...!








**ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు పట్టణం ఆగస్టు 07 (అఖండ భూమి న్యూస్):** "మన చండూరు -- మనం మార్చుకుందాం" అనే లక్ష్యంతో చండూరు వాలా టీమ్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం చండూరు పట్టణంలో భారీ అవగాహన ర్యాలీ విజయవంతంగా నిర్వహించారు..మాదకద్రవ్యాలు, మద్యం, ధూమపానం, గుట్కా, డ్రంక్ అండ్ డ్రైవ్, ప్రమాదకర బైక్ స్టంట్లకు దూరంగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పిస్తూ విద్యార్థులు, యువతతో కలిసి ర్యాలీ నిర్వహించారు..ఈ కార్యక్రమానికి చండూరు మున్సిపల్ కమిషనర్ మల్లేశం, చండూరు ఎస్సై జె. శివకుమార్, జెడ్పీహెచ్ఎస్ హై స్కూల్ హెడ్మాస్టర్, ముఖ్య అతిథులుగా హాజరై ర్యాలీని ఉద్దేశించి మాట్లాడారు..యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని వారు పిలుపునిచ్చారు..చండూరు వాలా టీమ్‌కు చెందిన సుమారు 50 మంది సభ్యులు సమిష్టిగా కృషి చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు..ప్రజల నుంచి, విద్యార్థుల నుంచి మంచి స్పందన లభించిందని నిర్వాహకులు తెలిపారు..ఈ సందర్భంగా చండూరు వాలా టీమ్ సభ్యులు మాట్లాడుతూ, "మన చండూరు -- మనం మార్చుకుందాం" అనే సంకల్పంతో భవిష్యత్తులో కూడా సమాజానికి ఉపయోగపడే అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు.."మనమందరం కలిసి మార్పు తీసుకురాగలము -- మాదకద్రవ్యాలకు దూరంగా ఉండండి, జీవితాన్ని ఎంచుకోండి, మెరుగైన భవిష్యత్తును ఎంచుకోండి"...అనే సందేశంతో నిర్వహించిన ఈ ర్యాలీ చండూరు పట్టణ ప్రజల్లో చైతన్యం కలిగించిందని పలువురు అభిప్రాయపడ్డారు.

# దంత సమస్యలకు దంత్ కాంతి ఒక దివ్యౌషధం.. ఇంటర్నేషనల్ జర్నల్‌లో కీలక విషయాలు!




మీరు ఏ టూత్‌పేస్ట్ వాడతారు? ఇది మీకు ఏ రకమైన టూత్‌పేస్ట్ అవసరమో దానిపై ఆధారపడి ఉంటుంది. దంత్ కాంతి టూత్‌పేస్ట్‌పై జరిగిన పరిశోధనలో ఆయుర్వేద పద్ధతిలో దంతాలను ఆరోగ్యంగా ఉంచే అన్ని లక్షణాలు దీనికి ఉన్నాయని పేర్కొంది. పతంజలి పరిశోధనా సంస్థ చేసిన పరిశోధనలో ఈ టూత్‌పేస్ట్ వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని పేర్కొన్నారు. దంతాలను శుభ్రం చేసుకోవడం నుండి అనేక చిన్న సమస్యలను పరిష్కరించడం వరకు, మనం టూత్‌పేస్ట్‌ను ఉపయోగిస్తాం. ప్రస్తుతం మార్కెట్లో చాలా కంపెనీల టూత్‌పేస్టులు అందుబాటులో ఉన్నాయి. ఆరోగ్యంగా ఉండాలంటే కొందరు దంతాల ఆరోగ్యానికి ఇది ఉత్తమమని పేర్కొంటున్నారు. కానీ గత కొన్ని సంవత్సరాలుగా, పతంజలి దంత్ కాంతి టూత్‌పేస్ట్ ప్రజల ఎంపికగా ఉంది. ఆయుర్వేద లక్షణాల వల్ల ఎటువంటి దుష్ప్రభావాలు లేకుండా, ఇప్పుడు చాలా మంది దీనిని ఉపయోగిస్తున్నారు. ఈ విషయంలో ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ మల్టీ-డిస్‌ప్లే ఎడ్యుకేషన్ రీసెర్చ్‌లో ఒక అధ్యయనం కూడా ప్రచురించింది. ఇది దంత్ కాంతి ఇతర టూత్‌పేస్ట్‌ల కంటే మెరుగైనదని, ప్రజలలో దాని డిమాండ్ కూడా పెరుగుతోందని పేర్కొంది. మంచి దంత ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పతంజలి దంత్ కాంతి ఉత్తమమైనది. ఇది అనేక చిన్న దంత సమస్యలను కూడా సులభంగా నయం చేస్తుంది. మీ దంతాలను ఆరోగ్యంగా ఉంచుకోవాలనుకుంటే మీరు దానిని ఉపయోగించాలి. దంతాలు మెరుస్తూ ఉండటం వల్ల దుర్వాసన, దంతాలలో క్రిమికీటకాలను నివారిస్తుంది. ఇది దంతాల బలహీనతకు, దంతాల పసుపు రంగుకు చికిత్స చేస్తుందని పేర్కొంది. ప్రత్యేకత ఏమిటంటే దంత్ కాంతి టూత్‌పేస్ట్ ఆయుర్వేద సూత్రాల ఆధారంగా తయారు చేయడం జరిగింది. ఇందులో ఆయుర్వేద మూలికలను ఉపయోగించారు. దంత్ కాంతితో పోటీ పడటానికి, బహుళజాతి కంపెనీలు కూడా ఆయుర్వేద టూత్‌పేస్ట్‌ను మార్కెట్లోకి విడుదల చేయాల్సి వచ్చింది. ఇతర టూత్‌పేస్టుల కంటే దంత్ కాంతి టూత్‌పేస్ట్ ఎక్కువగా అమ్ముడవుతోందని పరిశోధనలు చెబుతున్నాయి. అది అందుబాటులో లేని చాలా ప్రదేశాలలో, అక్కడ నివసించే ప్రజలు దానిని దూరం నుండి కొంటారు. దంత్ కాంతి అమ్మకాలు అనేక కోట్లు పెరిగాయని పరిశోధన పేర్కొంది. ఇతర టూత్‌పేస్ట్‌లతో పోలిస్తే ప్రజలు దంత్ కాంతిని ఉపయోగించడానికి ఇష్టపడతారు. దీనికి ప్రధాన కారణం ఇది పూర్తిగా ఆయుర్వేద, దేశీయమైనది. దాంత్ కాంతి టూత్‌పేస్ట్‌లో వేప, లవంగం, అకేసియా, పుదీనా వంటి సహజ పదార్థాలు చేర్చడం జరిగింది. ఇది దంతాల రక్షణకు, అందం రెండింటికీ ప్రభావవంతంగా ఉంటుంది. దంత్ కాంతి మంచి ప్రయోజనాల కారణంగా, దాని మార్కెట్ వాటా కూడా పెరుగుతోంది. ఇది 11% మార్కెట్ వాటాను కలిగి ఉంది. దాని ఆయుర్వేద పదార్థాల కారణంగా ఇతర పెద్ద బ్రాండ్‌ల కంటే మెరుగ్గా రాణిస్తోంది. అందుకే దంత్ కాంతికి డిమాండ్ పెరుగుతోంది. 41% మంది వినియోగదారులు దంత్ కాంతిని దాని ఆయుర్వేద పదార్థాల కారణంగా ఉపయోగిస్తున్నారు. 89% మంది వినియోగదారులు పతంజలి పట్ల బ్రాండ్ విధేయతను కలిగి ఉన్నారు. బ్యాక్టీరియాతో పోరాడటానికి, బలమైన దంతాలను పొందడానికి ఇతర కంపెనీల టూత్‌పేస్ట్ కంటే దంత్ కాంతి మంచిది. అందుకే ప్రజలు దీనిని ఉపయోగిస్తున్నారు. 32% కస్టమర్లు తమ స్వంత అభీష్టానుసారం కొనుగోలు చేస్తున్నారు. అయితే 26% కొనుగోలు నిర్ణయం తల్లిదండ్రులచే ప్రభావితమవుతుంది. దంత్ కాంతి దంతాలపై ఎలాంటి దుష్ప్రభావాలను కలిగించదు. ఈ కారణంగా, ప్రజలలో దీని డిమాండ్ నిరంతరం పెరుగుతోంది

# హోమ్‌లోన్ తీసుకుంటున్నారా? అప్లయ్ చేసే ముందు ఈ జాగ్రత్తలు పాటించడం మస్ట్..!











ఇల్లు కొనడం అనేది భారతదేశంలోని మధ్య తరగతి ప్రజలకు ఓ చిరకాల కోరిక. ఏళ్లుగా పొదుపు చేసుకున్న డబ్బుతో పాటు హోమ్ లోన్స్ తీసుకుని మరీ సొంతింటి కలను నెరవేర్చుకుంటూ ఉంటారు. అయితే హోమ్ లోన్స్ చెల్లింపు అనేది దీర్ఘకాలికంగా ఉంటుంది. కాబట్టి వడ్డీ విషయంలో ఒక్క శాతం తగ్గినా పెద్ద మొత్తంలో లాభం పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో హోమ్ లోన్ తీసుకునే సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో? తెలుసుకుందాం. మీకు రుణం మంజూరు చేయాలంటే బ్యాంకులు ముఖ్యంగా మీ సిబిల్ స్కోర్‌ను తనిఖీ చేస్తాయి. ఈ నేపథ్యంలో హోమ్ లోన్ తీసుకునే ముందుకు సిబిల్ వెబ్‌సైట్ లేదా ఏదైనా ఇతర అధికారికంగా ఆమోదించిన రేటింగ్ ఏజెన్సీ నుంచి మీ క్రెడిట్ హిస్టరీను డౌన్‌లోడ్ చేసుకోవాలి. మీ స్కోర్ మంచిగా ఉంటే తక్కువ వడ్డీకు రుణం పొందవచ్చు. మీకు రుణం మంజూరు చేయాలంటే బ్యాంకులు ముఖ్యంగా మీ సిబిల్ స్కోర్‌ను తనిఖీ చేస్తాయి. ఈ నేపథ్యంలో హోమ్ లోన్ తీసుకునే ముందుకు సి బిల్ వెబ్‌సైట్ లేదా ఏదైనా ఇతర అధికారికంగా ఆమోదించిన రేటింగ్ ఏజెన్సీ నుంచి మీ క్రెడిట్ హిస్టరీను డౌన్‌లోడ్ చేసుకోవాలి. మీ స్కోర్ మంచిగా ఉంటే తక్కువ వడ్డీకు రుణం పొందవచ్చు.

1 / 5

హోమ్ లోన్ తీసుకునే ముందు క్రెడిట్ కార్డు బిల్లులు, ఈఎంఐలు లేదా ఇతర రుణాలు ఏవైనా బకాయిలు ఉంటే వాటిని వాటి గడువు తేదీలలోపు చెల్లించాలి. ఈ చెల్లింపులు మిస్ అయితే మీ క్రెడిట్ స్కోర్ తీవ్రంగా ప్రభావితం అవుతుంది. హోమ్ లోన్ తీసుకునే ముందు క్రెడిట్ కార్డు బిల్లులు, ఈఎంఐలు లేదా ఇతర రుణాలు ఏవైనా బకాయిలు ఉంటే వాటిని వాటి గడువు తేదీలలోపు చెల్లించాలి. ఈ చెల్లింపులు మిస్ అయితే మీ క్రెడిట్ స్కోర్ తీవ్రంగా ప్రభావితం అవుతుంది.

2 / 5

మీకు క్రెడిట్ కార్డులు ఉంటే మీ వినియోగ నిష్పత్తిని మీ క్రెడిట్ పరిమితిలో 50 శాతం కంటే తక్కువగా ఉంచడానికి ప్రయత్నించాలి. క్రెడిట్ కార్డు అధికంగా వినియోగిస్తే మీరు క్రెడిట్ స్కోర్ తీవ్రంగా ప్రభావితం అవుతుంది. మీకు క్రెడిట్ కార్డులు ఉంటే మీ వినియోగ నిష్పత్తిని మీ క్రెడిట్ పరిమితిలో 50 శాతం కంటే తక్కువగా ఉంచడానికి ప్రయత్నించాలి. క్రెడిట్ కార్డు అధికంగా వినియోగిస్తే మీరు క్రెడిట్ స్కోర్ తీవ్రంగా ప్రభావితం అవుతుంది.

3 / 5

మీ లోన్ రీ పేమెంట్ సామర్థ్యాన్ని నిర్ణయించడానికి బ్యాంకర్లు మీ స్థిర ఆదాయ నిష్పత్తి (ఎఫ్ఓఐఆర్)ని పరిశీలిస్తారు. మీకు కొనసాగుతున్న వ్యక్తిగత రుణాలు లేదా ఇతర ఈఎంఐలు ఉంటే దరఖాస్తు చేసుకునే ముందు వాటిని ముందస్తుగా చెల్లించి మూసివేయడానికి ప్రయత్నించాలి. ఇలా చేస్తే మీ లోన్ రీపేమెంట్ సామర్థ్యం మెరుగ్గా ఉంటుంది. మీ లోన్ రీ పేమెంట్ సామర్థ్యాన్ని నిర్ణయించడానికి బ్యాంకర్లు మీ స్థిర ఆదాయ నిష్పత్తి (ఎఫ్ఓఐఆర్)ని పరిశీలిస్తారు. మీకు కొనసాగుతున్న వ్యక్తిగత రుణాలు లేదా ఇతర ఈఎంఐలు ఉంటే దరఖాస్తు చేసుకునే ముందు వాటిని ముందస్తుగా చెల్లించి మూసివేయడానికి ప్రయత్నించాలి. ఇలా చేస్తే మీ లోన్ రీపేమెంట్ సామర్థ్యం మెరుగ్గా ఉంటుంది.

4 / 5

మీరు లోన్ తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నప్పుడు బ్యాంకుల మధ్య వడ్డీ రేట్లను తరచూగా సందర్శిస్తూ ఉంటారు. అయితే మీరు వెళ్లిన ప్రతిసారీ వారు మీ క్రెడిట్ హిస్టరీ తీస్తారు. కాబట్టి మీరు బ్యాంకుల మధ్య వడ్డీ రేట్లను ఓ పది రోజుల్లో తెలుసుకుంటే మీ క్రెడిట్ హిస్టరీపై పెద్దగా ప్రభావం ఉండదు. మీరు లోన్ తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నప్పుడు బ్యాంకుల మధ్య వడ్డీ రేట్లను తరచూగా సందర్శిస్తూ ఉంటారు. అయితే మీరు వెళ్లిన ప్రతిసారీ వారు మీ క్రెడిట్ హిస్టరీ తీస్తారు. కాబట్టి మీరు బ్యాంకుల మధ్య వడ్డీ రేట్లను ఓ పది రోజుల్లో తెలుసుకుంటే మీ క్రెడిట్ హిస్టరీపై పెద్దగా ప్రభావం ఉండదు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఆగస్టు 07 (అఖండ భూమి న్యూస్):** జిల్లాలో కొనసాగుతున్న భారీ వర్షాల పరిస్థితుల దృష్ట్యా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ రాజేష్ చంద్ర ఆధ్వర్యంలో సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని వర్షాల పరిస్థితి, చెరువులు, వాగులు, రహదారులు, వంతెనలు, పాత భవనాలు, లోతట్టు ప్రాంతాల పరిస్థితిని సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని చెరువులు, వాగులు, కాలువలు, నీటి ప్రవాహాల వద్దకు ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ వెళ్లరాదని సూచించారు. ముఖ్యంగా యువత, పిల్లలు సెల్ఫీలు తీసుకోవడం, ఈత కొట్టడం లేదా ఉధృతంగా ప్రవహిస్తున్న నీటిని దాటేందుకు ప్రయత్నించడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను అప్రమత్తంగా ఉంచి, ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లకుండా పర్యవేక్షించాలని కోరారు. భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న లింగంపేట మండలం లింగంపల్లి గ్రామ సమీపంలోని కేకేవై రహదారిపై కిలోమీటర్ 121/2-4 వద్ద చేపట్టిన పునరుద్ధరణ పనులు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. సంబంధిత శాఖలు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టడంతో ఆ మార్గంలో రాకపోకలు పునరుద్ధరించబడినట్లు పేర్కొన్నారు. జిల్లాలోని చెరువుల కట్టలు, వంతెనలు, కల్వర్టులు, రహదారులు, పాత భవనాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా ప్రమాదకర పరిస్థితులు తలెత్తిన వెంటనే రక్షణ చర్యలు చేపట్టి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద చెరువు పూర్తిస్థాయిలో నిండి పొంగిపొర్లుతున్నందున, చెరువు పరివాహక ప్రాంతాలతో పాటు జీఆర్ కాలనీ ప్రజలు మరియు సమీప వార్డుల నివాసితులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అవసరం లేకుండా చెరువు పరిసర ప్రాంతాలకు వెళ్లవద్దని, అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. జిల్లాలో వర్షాల కారణంగా జరిగిన నష్టాలను కూడా సమీక్షించారు. ఇప్పటివరకు మొత్తం 171 గృహాలు దెబ్బతినగా, వాటిలో 167 గృహాలు పాక్షికంగా, 4 గృహాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. అదేవిధంగా 4 చెరువులు దెబ్బతినగా, 32 రహదారులు వివిధ ప్రాంతాల్లో దెబ్బతిన్నట్లు అధికారులు నివేదించారు. నష్టపరిహార అంచనా, పునరుద్ధరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే జిల్లా యంత్రాంగానికి సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి, డిప్యూటీ శిక్షణ కలెక్టర్ రవితేజ, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. మోహన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ పర్వతాలు, ఆర్ అండ్ బి ఈఈ రమేష్‌తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ (చెస్ నెట్‌వర్క్) కాకతీయ సాండ్‌బాక్స్ ఆధ్వర్యంలో చెస్ బోర్డుల పంపిణీ

## అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ (చెస్ నెట్వర్క్)..





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఆగస్టు 07 (అఖండ భూమి న్యూస్):** జిల్లా కేంద్రంలోని శ్రీ సరస్వతీ విద్యా మందిర్ హైస్కూల్, కామారెడ్డిలో మంగళవారం అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ (చెస్ నెట్‌వర్క్), కాకతీయ సాండ్‌బాక్స్ , ఆత్మచరణ్ రెడ్డి ఆధ్వర్యంలో చెస్ బోర్డుల పంపిణీ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్. ఎస్ నారాయణ గుప్తా , అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలంగాణ యూనివర్సిటీ మాట్లాడుతూ, విద్యార్థులను సంపూర్ణ వ్యక్తిత్వంతో తీర్చిదిద్దడంలో శ్రీ సరస్వతీ శిశు మందిర్ విద్యాసంస్థలు విశిష్ట పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. క్రమశిక్షణకు ఈ పాఠశాలలు మారుపేరని పేర్కొన్నారు. చెస్ ఆటలో రాణించాలంటే ఏకాగ్రత ఎంతో అవసరమని, ప్రస్తుతం పిల్లలు మొబైల్ ఫోన్లకు ఎక్కువగా అలవాటు పడుతున్న నేపథ్యంలో చెస్ వంటి మేధోక్రీడలు వారి ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, ఆలోచనా సామర్థ్యాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన "ఖేలో ఇండియా" కార్యక్రమాన్ని ప్రస్తావిస్తూ, సరస్వతీ శిశు మందిర్ విద్యార్థులు చెస్‌లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ప్రత్యేక అతిథిగా పాల్గొన్న శ్రీ రంగా వెంకటేశ్వర్ గౌడ్ గారు, జిల్లా యువజన స్పోర్ట్స్ అథారిటీ అధికారి మాట్లాడుతూ, క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, ఆత్మవిశ్వాసాన్ని, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. నేటి తల్లిదండ్రులు పిల్లలను ఉద్యోగాల కోసమే చదివిస్తున్నారని, క్రీడాకారులుగా ఎదగాలని ప్రోత్సహించే వారు చాలా తక్కువగా ఉన్నారని అన్నారు. ప్రతి విద్యార్థి విద్యతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు డా. శ్యాంసుందర్ , ఉపాధ్యక్షులు గంగారెడ్డి , జిల్లా కార్యదర్శి గీరెడ్డి రాజిరెడ్డి , సంచాలన సమితి అధ్యక్షులు బొడ్డు శంకర్ ,ప్రతాప్ గౌడ్ , ముప్పారప్ ఆనంద్ , రాజేందర్ గౌడ్ గారు, శ్రీ గోపాలకృష్ణ , విభాగ్ శైక్షణిక్ సంయోజక్ శ్రీ పక్కి శ్రీనివాస్ గారు, పాఠశాల ప్రధానాచార్యులు నల్ల నాగభూషణం , అకాడమిక్ ప్రిన్సిపాల్ నాగేష్ , ఇందూర్, కామారెడ్డి జిల్లాలకు చెందిన వివిధ పాఠశాలల ఆచార్యులు, మాతాజీలు పాల్గొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులకు చెస్ బోర్డులను పంపిణీ చేసి, చెస్ ఆటను విస్తృతంగా అభ్యసించాలని ప్రోత్సహించారు.

# రిటైర్మెంట్ తర్వాత ప్రతి నెలా ఆదాయం.. వారికి ఆ పథకంతో వరం



ఉద్యోగ విరమణ అనేది ప్రతి ఒక్కరి జీవితంలో అత్యంత కీలకమైన, తప్పనిసరి అయిన ఘట్టం. ఉద్యోగం చేసేటప్పుడు ప్రతి నెలా ఆదాయం పొందుతారు. విరమణ తర్వాత అది ఆగిపోతుంది. వయసు పైబడడంతో అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. ఆదాయం తగ్గిపోవడంతో పాటు వైద్య ఖర్చులు పెరుగుతాయి. ఇలాంటి సమయంలో చక్కని ప్రణాళిక వేసుకుంటే విశ్రాంత జీవితాన్ని సంతోషంగా గడపొచ్చు. ఉద్యోగ విరమణ తర్వాత ఆర్థిక స్థిరత్వం కొరుకునే సీనియర్ సిటిజన్లకు కేంద్రం ప్రభుత్వం సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీమ్ (ఎస్ సీఎస్ఎస్) అనే పథకాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. దీని ఉపయోగాలు, ఇతర వివరాలు ఇలా ఉన్నాయి. సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీమ్ ద్వారా అనేక ప్రయోజనాలు కలుగుతాయి. ఇది ప్రభుత్వ మద్దతు కలిగిన ఫిక్స్ డ్ డిపాజిట్ పథకం. సీనియర్ సిటిజన్లకు హామీ ఇచ్చిన రాబడిని అందిస్తుంది. ఈ పథకంలో చేరడానికి 60 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయసున్నవారు అర్హులు. సూపర్ యాన్యుయేషన్, వీఆర్ఎస్, స్పెషల్ వీఆర్ఎస్ కింద పదవీ విరమణ చేస్తే 55 ఏళ్ల నుంచి 60 ఏళ్ల లోపు చేరవచ్చు. రిటైర్డ్ డిఫెన్స్ సర్వీసెస్ సిబ్బందికి 50 ఏళ్ల నుంచే అవకాశం కల్పించారు. వ్యక్తిగతంగా లేదా జీవిత భాగస్వామితో కలిసి ఎస్సీఎస్ఎస్ ఖాతాను తీసుకోవచ్చు. కనీసం రూ.1000, గరిష్టంగా రూ.30 లక్షల వరకూ డిపాజిట్ చేయవచ్చు. ఖాతా కాల పరిమితి ఐదేళ్లు ఉంటుంది. అవసరమైతే మరో మూడేళ్లు పొడిగించుకోవచ్చు. ఏటా ఏప్రిల్, జూలై, అక్టోబర్, జనవరి నెలల మొదటి పనిదినంలో వడ్డీని చెల్లిస్తారు. ఆ సమయంలో క్లెయిమ్ చేసుకోకపోతే వడ్డీ పెరగదు. కొన్ని సమయాల్లో నిబంధనలకు లోబడి ఏడాది తర్వాత ఖాతాను మూసివేయవచ్చు. ఈ పథకం వల్ల వడ్డీతో పాటు కొన్ని ఇతర ప్రయోజనాలు లభిస్తాయి. సీనియర్ సిటిజన్ (తల్లి) కు పన్ను మినహాయింపులు అందజేస్తారు. దీనిలో పెట్టుబడికి సెక్షన్ 80 సీ కింద ఏడాదికి రూ.1.50 లక్షల వరకూ మినహాయింపు ఇస్తారు. అయితే వడ్డీ రూపంలో వచ్చే ఆదాయానికి పన్ను కట్టాలి. దీనిలోనూ రూ.50 వేల వరకూ పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. కాగా.. ఈ పథకంలో పెట్టుబడి కోసం కుమారుడు లేదా కుమార్తె తమ సీనియర్ సిటిజన్ తల్లికి ఇచ్చే బహుమతి ఏదైనా ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 56 ప్రకారం పన్ను రహితంగా ఉంటుంది. ప్రభుత్వ, ప్రైవేటు రంగ బ్యాంకులు, పోస్టాఫీసుల్లో చాలా సులభంగా ఎస్సీఎస్ఎస్ ఖాతాలను తెరవొచ్చు. ముందుగా సమీపంలోని బ్రాంచ్ కు వెళ్లి, దరఖాస్తు ఫారంలో వివరాలు నింపాలి. మీ పాన్ కార్డు, పాస్ పోర్టు సైజు ఫొటో, చిరునామా రుజువులు అందజేయాలి. ఖాతాలో రూ.లక్ష కంటే తక్కువ డిపాజిట్ చేస్తే నగదు అందజేయవచ్చు. ఆ పరిమితి దాటితే చెక్కు ద్వారా సొమ్ము అందజేయాలి. ఖాతా తెరిచిన తర్వాత మీకు పాస్ పుస్తకం అందజేస్తారు.

# భారతదేశ ఆయుధాలపై ప్రపంచ దేశాల ఆసక్తి.. గణనీయంగా పెరిగిన ఎగుమతులు



భారతదేశంలో తయారీ రంగం రోజురోజుకూ వృద్ధి చెందుతుంది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్, ఇండియా పరస్పర సైనిక చర్యతో ఇండియా పవర్ ఏంటో? ప్రపంచ దేశాలకు తెలిసింది. దీంతో చాలా దేశాలు భారతదేశంలో తయారయ్యే రక్షణ రంగ ఉత్పత్తుల కొనుగోలుకు ముందుకు వస్తున్నాయి. ఆపరేషన్ సింధూర్ ఎఫెక్ట్ వల్లే కాకుండా ముందు నుంచే అంటే ఓ పదేళ్ల నుంచే రక్షణ రంగ ఉత్పత్తులు భారీగా పెరుగుతున్నాయి. భారతదేశంలో గత 11 సంవత్సరాల్లో దాదాపు 100 దేశాలకు భారతదేశం చేసిన రక్షణ ఎగుమతులు 34 రెట్లు పెరిగాయి, 2014 ఆర్థిక సంవత్సరంలో రూ.686 కోట్ల నుంచి 2025 ఆర్థిక సంవత్సరంలో రూ.23,622 కోట్లకు చేరుకున్నాయి. ముఖ్యంగా పారిశ్రామిక లైసెన్సింగ్ విధానాన్ని సరళీకృతం చేయడం, లైసెన్స్ పాలన నుంచి భాగాలను తొలగించడం, పరికరాల ఎగుమతులకు నియమాలను సడలించడం వంటి అనేక విధాన చర్యలు భారతదేశం రక్షణ పరికరాల నికర దిగుమతిదారు నుంచి ఎగుమతిదారుగా మారడానికి దోహదపడ్డాయని నిపుణులు పేర్కొంటున్నారు. దేశ రక్షణ పరికరాలు తాజా సాంకేతిక పరిజ్ఞానంతో బాగా అనుసంధానించి ఉండడం వల్ల భారతదేశ రక్షణ ఎగుమతులు ప్రస్తుతం ఉన్న దానికంటే చాలా ఎక్కువ వేగంతో పెరుగుతాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. 2025 ఆర్థిక సంవత్సరంలో భారతదేశ రక్షణ ఎగుమతులు రికార్డు స్థాయిలో రూ.23,622 కోట్లకు పెరిగాయి. 2024 ఆర్థిక సంవత్సరంలో రూ.21,083 కోట్ల నుంచి 12 శాతం పెరిగి ఈ స్థాయికు చేరాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుత 2026 ఆర్థిక సంవత్సరంలో భారతదేశ రక్షణ రంగ ఎగుమతులు రూ.30,000 కోట్లు దాటాలని లక్ష్యంగా పెట్టుకుంది. 2029 నాటికి రక్షణ ఎగుమతులను రూ.50,000 కోట్లకు పెంచాలని రక్షణ మంత్రిత్వ శాఖ లక్ష్యంగా పెట్టుకుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. గతంలో భారతదేశం రక్షణ రంగ ఉత్పత్తుల కోసం ఎక్కువగా దిగుమతులపై ఆధారపడేది. అయితే గత పదేళ్లల్లో ప్రభుత్వ చర్యలతో ఎగుమతులు చేసే స్థాయికు ఎదిగింది. గత ఆర్థిక సంవత్సరంలో దాదాపు 80 దేశాలకు భారతదేశ తయారీ రక్షణ రంగ ఉత్పత్తులు ఎగుమతి అయ్యాయని రక్షణ మంత్రిత్వ శాఖ ఏప్రిల్ 1న ఒక ప్రకటనలో తెలిపింది. భారతదేశంలో బ్రహ్మోస్‌తో పాటు ఇతర బాలిస్టిక్ క్షిపణులైన కే4, కే15, ఆర్టిలరీ గన్స్, టెక్ ఎనేబుల్డ్ రైఫిల్స్ ఇతర దేశాలను ఆకర్షిస్తున్నాయని నిపునులు చెబుతున్నారు .రక్షణ మంత్రిత్వ శాఖ ఏప్రిల్ నెలలో విడుదల చేసిన ప్రకటనలో రక్షణ ప్రభుత్వ రంగ సంస్థలు 2025 ఆర్థిక సంవత్సరంలో తమ ఎగుమతుల్లో 42.9 శఆతం గణనీయమైన పెరుగుదలను చూపించాయని పేర్కొంది. 2025 ఆర్థిక సంవత్సరంలో రక్షణ ఎగుమతుల్లో ప్రైవేట్ రంగంతో పాటు డీపీఎస్‌యూలు వరుసగా రూ.15,233 కోట్లు, రూ.8,389 కోట్లు వాటాను సాధించాయి. అయితే 2024 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన గణాంకాలు వరుసగా రూ.15,209 కోట్లు, రూ.5,874 కోట్లుగా ఉన్నాయి. ముఖ్యంగా రక్షణ ఎగుమతులు 21 రెట్లు పెరిగాయి. 2004-14 దశాబ్దంలో రూ.4,312 కోట్ల నుండి 2014-24 దశాబ్దంలో రూ.88,319 కోట్లకు పెరిగాయి.

# సిఎంఆర్ ఎల్ ఓ సి చెక్కు అందజేత....



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఆగస్టు 07 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం చెందిన కంశెట్టి మణెమ్మ కీళ్ల ఆపరేషన్ నిమిత్తం సిఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకోగా గ్రామ సర్పంచి ఐరన్ నరసయ్య రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ దృష్టికి తీసుకెళ్లగా వారు 75,000 వేల రూపాయలు సి ఎం ఆర్ ఎల్ ఓ సి మంజూరు చేయించారు. మంగళవారం రోజున కంసెట్టి మన్నెమ్మకు అందజేశారు. స్థానిక సర్పంచ్ ఐరనీ నరసయ్య మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి తీగల తిరుమల్ గౌడ్, మాజీ అధ్యక్షులు అనంతరెడ్డి, పట్టణ టౌన్ అధ్యక్షులు సీతారాం మధు, డైరెక్టర్ గోపాల్ రెడ్డి, వార్డు సభ్యులు కూర లత సంతోష్, చేనేత చైర్మన్ బత్తిని సిద్ధ రాములు, కటికే శ్రీనివాస్ నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

# షబ్బీర్ అలీని కలిసిన జంగంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఆగస్టు 07 (అఖండ భూమి న్యూస్):** హైదరాబాదులో ని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీని కలిసిన జంగంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం కలిశారు. గ్రామంలోని పలు సమస్యలను నాయకులు షబ్బీర్ అలీ దృష్టికి తీసుకురగా షబ్బీర్ అలీ వెంటనే సంబంధిత అధికారులకు వెంటనే ఫోన్ చేసి జంగంపల్లి గ్రామ సమస్యలను త్వరగా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ప్రకాష్, వార్డ్ మెంబెర్ రవి, సిద్దారములు, మాజీ సర్పంచ్ నర్సింలు, టెంపుల్ డైరెక్టర్ కార్తీక్, ఆనంద్, బాలనర్సవ్వ, రామస్వామి, ఫయాజుద్దీన్, రమేష్ గౌడ్, నర్సింలు, దుర్గయ్య, అర్చన, బాలనర్సవ్వ, లింగం బాలయ్య, రాజు, ప్రవీణ్ గౌడ్ పాల్గొన్నారు.